తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
07 ఆగష్టు 2026
పేజీలు : 8
Follow :

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

### అన్ని శాఖల సమన్వయంతో వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం : కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జనంసాక్షి):** ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా, పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేస్తూ సంపూర్ణ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ఆగస్టు 15న ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. వేదిక, అతిథుల సీటింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, తదితర అంశాల్లో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా సమగ్ర జిల్లా ప్రగతి నివేదికను సిద్ధం చేయాలని జిల్లా ప్రణాళికాధికారి కి కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రజాప్రతినిధులు, విశిష్ట అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు.జాతీయ భావనను పెంపొందించేలా విద్యార్థులతో దేశభక్తిని చాటే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ,సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల వివరాలతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని అధికారులను



ఆదేశించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ యన్ వై గిరి. డి ఆర్ వో దామోదర్ రెడ్డి , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 06 (జనం సాక్షి);**
ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు.ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన సమయంలో ఉద్యమ స్ఫూర్తిని సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేస్తూ, తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లో చైతన్యంగా మలచడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు.సమాజం పట్ల నిబద్ధతతో అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని,ఆయన ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ యూనిట్ పనులు వేగవంతం చేయాలి


వార్తా లోపలి పేజీలో

## ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

### జయంతి వేడుకలో కలెక్టర్ భవేష్ మిశ్రా



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 06 జనంసాక్షి:** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ భవేష్ మిశ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆచార్య జయశంకర్ అందించిన సేవలను కొనియాడారు. తెలంగాణ భావజాలాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుడని ప్రశంసించారు. 1969 ఉద్యమంతో పాటు మలి విడత ఉద్యమం లోనూ ప్రజలను ప్రత్యేకించి విద్యార్థులు, యువతను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. ఆ మహనీయుడి ఆశయాల సాధనకు అన్ని వర్గాల వారు సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అంతకుముందు కంటేశ్వర్ చౌరస్తాలో గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి అదనపు కలెక్టర్ వి.భుజంగరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల బాధ్యులు ప్రొఫెసర్ జయశంకర్ సేవలను శ్లాఘిస్తూ, జయంతి వేడుకలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఆర్ఓ గీత, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారిణి రజిత, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

○..క్షేత్రస్థాయిలో అధికారులు చురుగ్గా పనిచేయాలి
○మిషన్ భగీరథ లోపాలపై సమగ్ర నివేదిక..
○వీబీజీరామ్‌జీ పనులు, జలసిరి కార్యక్రమం గడువులోగా పూర్తి చేయాలి
○ముత్తారం మండల సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయా శ్రీహర్ష





**ముత్తారం ఆగస్టు 06 (జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కోయా శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం ముత్తారం మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన వివిధ శాఖల పనితీరును సమగ్రంగా సమీక్షించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించా లని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే విధంగా అధి కారులు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. మిషన్ భగీరథ పథకం అమలులో ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మండలంలో కొనసాగుతున్న వీబీజీ?రామ్‌జీ పనులతో పాటు జలసిరి కార్యక్రమాన్ని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించాలని, ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అభివృద్ధి పనుల అమలులో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రతి పనిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు కట్టుబడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల ప్రత్యేక అధికారి రవీందర్, ఎంపిడివో ప్రవీణ్ కుమార్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్,సర్పంచ్లు సుధాటి రవీందర్ రావు, అత్తే చంద్రమౌళి, పోతిపెద్ది కవిత, అన్నపూర్ణ, రాపెల్లి రాజయ్య,రాజేశం,చొప్పరి సంపత్, జ్యోతి,తిరుమల, రాజేశ్వరి తోపాటు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు .




## ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళి

**ఇల్లంతకుంట, ఆగస్టు 6( జనంసాక్షి )**

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు చేసిన కృషి చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సిరిసిల్ల అశోక్ , సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాకాలంలోనూ ప్రజాసేవకు ఆటంకం ఉండకూడదని రెన్ కోట్ సిబ్బందికి అందజేసిన సర్పంచ్ మామిడి రాజు



**ఇల్లంతకుంట జూలై 06(జనంసాక్షి )**

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇల్లంతకుంట గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బందికి రక్షణ కోసం సర్పంచ్ మామిడి రాజు ఆధ్వర్యంలో రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు. వర్షాలు కురుస్తున్న సమయంలోనూ గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో కార్మికులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని సర్పంచ్ తెలిపారు. వారి ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని రెయిన్‌కోట్లు అందజేసినట్లు పేర్కొన్నారు. గ్రామ పరిశుభ్రత, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామ ప్రజలు ఒగ్గు రమేష్, రాములు, సలీం, గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## టీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 6 ( జనం సాక్షి)**

తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టీఎల్ఎఫ్) కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక విజ్డమ్ అకాడమిలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎల్ఎఫ్ రాష్ట్ర సమన్వయకర్త పోకల నాగయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోకల నాగయ్య మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం పోరాడి, "నీళ్లు?నిధులు?నియామకాలు" అనే నినాదంతో తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ ఆయన ఆశయాలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు పూర్తిగా సాకారం అయ్యే వరకు టీఎల్ఎఫ్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం పాల్గొన్న వారికి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమం లో టీఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరాజు సత్యనారాయణ రాజు, జిల్లా అధ్యక్షుడు ముత్తోజు సదానంద చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొంగోని రాజు, నగర ప్రధాన కార్యదర్శి విలసాగరం మధుకర్, జిల్లా కార్యదర్శి విజ్డమ్ సతీష్‌తో పాటు పలువురు ప్రైవేట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై కాలనీవాసుల ధర్నా

### డ్రైనేజీ దుర్గంధం, దోమల బెడద.. నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

**వేములవాడ, ఆగస్టు 6(జనం సాక్షి)**

వేములవాడ పట్టణంలోని 3 వ వార్డు కట్ట మైసమ్మ ఆలయం ముందు గల ఒక భవంతి నుంచి నిరంతరం పారుతున్న మురుగునీటి సమస్యపై స్థానిక ప్రజలు గురువారం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రధాన రహదారిపై నిరసనకు దిగారు. రహదారిపై మురుగునీరు చేరడంతో పాటు తీవ్ర దుర్గంధం వస్తోందని, కాలనీవాసులు రాకపోకలు సాగించలేక తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు భవన యజమానికి ఈ విషయమై పలుమార్లు మొరపెట్టుకున్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని, కనీస బాధ్యత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడ్డారు. అలాగే పట్టణ మున్సిపల్ అధికారులకు సైతం అనేకసార్లు విన్నవించినా సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో నిల్వ ఉంటున్న మురుగునీటి వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయి కాలనీలో విష జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని, చిన్న పిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని వాపోయారు. మురుగు నీటి వల్ల కలిగే దుర్గంధాన్ని భరించలేకపోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాహనాలను అడ్డుకుని రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఆ



ప్రాంతంలో కాసేపు తీవ్ర గందరగోళం, ట్రాఫిక్ నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని నిరసనకారులతో చర్చలు జరిపారు. మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు తమ ధర్నాను విరమించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన యజమానిపై చర్యలు తీసుకుని, డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ధర్నాలో మహిళలు, కాలనీవాసులు ఉన్నారు.

## వేములవాడ సబ్ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించిన రాజన్న జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్



**వేములవాడ, ఆగస్టు 6,(జనంసాక్షి)**

వేములవాడ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని రాజన్న జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ బుక్, క్రైమ్ రికార్డులు, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. సబ్ డివిజన్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్ , ట్రయల్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా పోక్సో కేసుల్లో నాణ్యమైన (క్వాలిటీ) దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలు సేకరించాలని సూచించారు. ప్రతి కేసులో ఎస్ ఓ పి ప్రకారం దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో 5ఎస్ అమలును పరిశీలించిన డీఐజీ ఫైళ్లను క్రమబద్ధంగా నిర్వహిస్తూ 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో శాంతిభద్రతల పరిరక్షణకు సీఐలు, ఎస్‌ఐలు నిరంతరం చర్యలు చేపట్టాలని, పోలీస్ స్టేషన్లను తరచుగా తనిఖీ చేస్తూ సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. దక్షిణకాశిగా ప్రసిద్ధి చెందిన వేములవాడకు దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీని మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.

**భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన డీఐజీ.**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న డీఐజీకి ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. డిఐజి వెంట ఎస్పీ మహేష్ బి. గితే,డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ లు, ఎస్.ఐ లు ఉన్నారు.

# ప్లాస్టిక్ యూనిట్ పనులు వేగవంతం చేయాలి

### ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ పరిశీలించిన కలెక్టర్ బి.సత్యప్రసాద్

**మల్యాల ఆగస్టు 6 (జనం సాక్షి)**

మండల కేంద్ర శివారులో మల్యాల,పెగడపెల్లి, కొడిమ్యాల మండలాలకు సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించి పనులు నాణ్యతతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. యూనిట్ ఏర్పాటుకు అవసరమైన యంత్రాల కొనుగోలు,నిర్వహణ విధానాలపై అధికారులను వివరాలు అడగగా మార్గదర్శకాల మేరకు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్‌లో బేలింగ్ మెషిన్,ష్రెడర్ మెషిన్,లిఫ్టింగ్ కార్ట్, వెయింగ్ మెషిన్ తదితర ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ,గ్రామీణ పారిశుధ్య మెరుగుదలతో పాటు స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ)లక్ష్యాల సాధనకు మరింత తోడ్పాటు అందుతుందని, గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ,



వర్గీకరణ, రీసైక్లింగ్,రీసైక్లింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించి పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు కీలకంగా ఉపయోగ పడుతుందని తెలిపారు. అనంతరం మానాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న వివో భవనాన్ని పరిశీలించి త్వరగా వినియోగం లోకి తీసుకురావాలని మహిళల సంఘాల సభ్యులకు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ పిఆర్ లక్ష్మణ్ రావు, ఎంపిడివో స్వాతి,తహసీల్దార్ శ్రీనివాస్,మల్యాల సర్పంచ్ బోట్ల జయ,మనాల సర్పంచ్ పాపారావు,ఆర్ఐ తిరుపతి ,రాణి, సంబంధిత శాఖల అధికారులు,మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత, ఉద్యమ కెరటం: జయశంకర్ సార్

వేములవాడ, ఆగస్టు 6(జనం సాక్షి) తెలంగాణ సిద్ధాంతకర్త, స్వరాష్ట్ర భావజాల వ్యాప్తి కోసం జీవితాన్ని అర్పించిన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ, జయంతి సందర్భంగా, వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ , అగ్రహారం డిగ్రీ కళాశాలలో, ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, నీళు ,, నిధులు, నియామకాలలో తెలంగాణ నష్టపోయిందంటూ పలు సమావేశాలలో తన గొంతుక వినిపించిన తెలంగాణ ఉద్యమ మాస్టారు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 1934 ఆగస్టు 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూరు మండలం, అక్కంపేట గ్రామంలో మహాలక్ష్మి ,లక్ష్మీ కాంతారావు దంపతులకు జయశంకర్ జన్మించారని, తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం గల ఆయన తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారని, బెనారస్ యూనివర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా తీసుకుని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ పూర్తి చేశారని, 1975 నుంచి 1979 వరకు సికేఎం కాలేజీ ప్రిన్సిపల్ గా పనిచేశారని, 1979 నుంచి 91 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా 1991 నుంచి 1994 వరకు అదే విశ్వ విద్యాలయం లో ఉప కులపతిగా సేవలందించారని, ఆజన్మ బ్రహ్మచారిగా ఉంటూ ఏనాడు పదవులు ,వ్యక్తిగత ప్రయోజనాలు ఆశించలేదని, తెలంగాణ సమాజం పడుతున్న కష్టమే తన కష్టంగా భావించి చివరి శ్వాస వరకు ఉద్యమ రథాన్ని నడిపారని అన్నారు. ప్రాంతీయ అసమానతలు, నదీ జలాల పంపిణీలోని తేడాలపై శాస్త్రీయంగా అధ్యయనం చేసి ప్రజలకు వివరించారని, తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ సార్ సేవలను గుర్తించి ఆయన పేరు మీదుగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు చేసిందని, విద్యారంగంలో ప్రతి ఏటా జూన్ లో జరిగే



బడి పండుగకు 'జయశంకర్ బడిబాట' అనే నామకరణం చేశారని అన్నారు. తెలంగాణ చరిత్రలో ఆయన స్థానం శాశ్వతమని, ఆగస్టు 6న ఆయన జయంతిని జరుపుకోవడం అంటే ఒక మహనీయుడిని స్మరించుకోవడం మాత్రమే కాదని, ఆయన ఆశయాలను, ఆలోచనలను, ప్రజాసేవా దృక్పథాన్ని తదుపరి తరాలకు అందించడం కూడా" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అంజమ్మ ,ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సుందరగిరిలో నెరవేరిన 'బతుకమ్మ ఘాట్' రహదారి కల

◆ రూ.30 లక్షల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం

◆ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సర్పంచ్, గ్రామస్థుల కృతజ్ఞతలు






చిగురుమామిడి ఆగస్టు 6(జనంసాక్షి): మండలంలోని సుందరగిరి గ్రామంలో బతుకమ్మ ఆటస్థలం వరకు వెళ్లే రోడ్డు తో పాటు ఇప్పల్లపల్లె నుండి వెళ్లే మార్గాల్లో దశాబ్దాలుగా ఉన్న రోడ్డు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. రూ.30 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన రెండు సీసీ రహదారుల నిర్మాణం పూర్తయింది. ఈ రోడ్ల నిర్మాణం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి మాట్లాడుతూ.. తన హయాంలో గ్రామానికి ఎంతో కీలకమైన ఈ రెండు సీసీ రహదారుల నిర్మాణం పూర్తి కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నూతనంగా నిర్మించిన రహదారుల వల్ల బతుకమ్మ పండుగ సమయంలో మహిళలకు రవాణా కష్టాలు తీరడంతో పాటు, నిత్యం పొలాలకు వెళ్లే రైతులకు, మత్స్యకారులకు, గౌడ కార్మికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. సుందరగిరి దశాబ్దాల కలను గుర్తించి, రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరు చేయించిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి, ఉప సర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంపత్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటిన బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి

బోధన్, ఆగస్టు 6 ( జనంసాక్షి ) :



వన మహోత్సవంలో భాగంగా గురువారం బోధన్ ప్రభుత్వ కళాశాల ప్రహరీ గోడ వెంట బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని గుర్తు చేశారు. ప్రజలందరూ తమ ఇళ్లలో, పరిసరాల్లో విరివిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటడంతోనే సరిపెట్టకుండా నాటిన ప్రతి మొక్కనూ బాధ్యతగా పెంచి పోషించి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ వనమహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పట్టణంలోని వివిధ వార్డుల కౌన్సిలర్లు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, పాఠశాల విద్యార్థినులు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేశారు. తర్వాత మున్సిపల్ కార్యాలయం లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పరితపించిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. ఆయన కలలుగన్న తెలంగాణ అభివృద్ధి కోసం, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకలలో మున్సిపల్ చైర్‌పర్సన్ తో పాటు మునిసిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ బానిస, వలస విముక్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్

### ధ్యానంతో మోదీజీ 3 గంటల నిద్రతో దేశసేవ చేస్తూ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తున్నారు: ఇటిక్యాల సర్పంచ్ నీరటి శ్రీనివాస్

రాయికల్ ఆగస్టు 4జనం సాక్షి :
ఆంధ్ర పాలకుల పాలనలో తెలంగాణ ఎదుర్కొన్న బానిసత్వం, వలస విధానాల నుంచి విముక్తి కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ అని ఇటిక్యాల గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అన్నారు. గురువారం జయశంకర్ సార్ జయంతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణకు నిధులు, నియామకాలు, ఉద్యోగాలు, నీటి వనరుల విషయంలో జరిగిన అన్యాయాన్ని దేశానికి తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాన్నే అంకితం చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ధ్యాన గురువులు విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ధ్యానం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్యానాన్ని ఆచరిస్తూ రోజుకు సుమారు మూడు గంటలే నిద్రపోయినా దేశరక్షణ, అభివృద్ధే ధ్యేయంగా దేశసేవలో నిరంతరం నిమగ్నమై పని చేస్తున్నారని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు మోదీజీ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, వి.డి.సి. చైర్మన్ జాతీయవాది అనుపురం లింబాద్రి గౌడ్, మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య?వేణు, లయన్స్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తోట రాజేష్, రాంరెడ్డి, ధ్యాన గురువులు తులసి నర్సయ్య, లత, మమత, తేజశ్విని, సుమలత, రాజశ్రీ, పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, హన్మంతరావు, ఎద్దండి రమేష్, జియావుద్దీన్, ముజాహిద్, నీరజ, సమత, రాజం తదితరులు పాల్గొన్నారు.





# బోధన్ పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

బోధన్, ఆగస్టు 6 ( జనంసాక్షి ) :
బోధన్ పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాన్ని విశ్వకర్మ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర స్వర్ణకార సంఘం కార్యదర్శి మారోజు సుధాకర్ చారి, స్వర్ణకార సంఘం పట్టణ అధ్యక్షులు బొప్పాపూర్ హన్మాండ్లు చారి పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి త్రివేణి నాగరాజు చారి, విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారి నారోజు వెంకటరమణచారి, కన్నోజ్ వార్ బాలాజీ, హుంసా ధర్మపురి చారి, కందుకూరు సత్యనారాయణ చారి, నాగ బ్రహ్మచారి, నరేష్ చారి, కృష్ణ పల్లి రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా విజయ సాయి ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా ప్రదర్శన

బోధన్, ఆగస్టు 6 ( జనంసాక్షి ) :
తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా ప్రదర్శన గురువారం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పాఠశాల యాజమాన్యం, తెలుగు భాషా బోధించే అధ్యాపక బృందం ఎకడమిక్ ఇంచార్జ్ సువర్చల పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రారంభమైన తెలుగు భాషా ప్రదర్శనలో రమారమి 150 మంది విద్యార్థులు 115 ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. తెలుగు వర్ణమాల మొదలుకొని చందస్సు వరకు ఈ ప్రదర్శనలో చోటు చేసుకున్నాయి తెలంగాణ మాండలికం పదాలు, ఆటల ద్వారా తెలుగు అక్షరాలు, పదాల కూర్పు, సామెతలు, తెలుగు భాషా పరిజ్ఞానాన్ని చాటే పటాలు, తెలంగాణ సాంప్రదాయ కళారూపాలు ,ప్రదర్శనలలో చోటు చేసుకున్నాయి. విద్యార్థుల తెలంగాణ తల్లి, రాముడు, సీతా, లక్ష్మణుడు, లవకుశ



వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ ప్రదర్శనను శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణమోహన్ మేనేజర్ చక్రవర్తి అకాడమిక్ ఇంచార్జ్ శ్రీమతి సువర్చల తెలుగు విభాగం అధిపతి శిరీష , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ ను కలిసిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంగల రవీందర్ ముదిరాజ్

**భిక్కనూరు ఆగస్టు 06 (జనంసాక్షి)**
భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన ఆర్టీఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంగల రవీందర్ గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ దేశాల భూపాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు, ఈసందర్భంగా కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 అమలు ప్రజలకు సకాలంలో కావలసిన సమాచారం అందే విధానం అధికారుల బాధ్యతలపై చర్చించారు, ప్రజలకు పారదర్శక పాలన అందించడంలో సమాచార హక్కు చట్టం కీలకపాత్ర వహిస్తుందని వారు పేర్కొన్నారు, ఆర్టిఐ చట్ట ప్రకారం దాఖలైన దరఖాస్తుకు 30 రోజుల లోపు సమాచారం అందించడం సంబంధిత ప్రజా సమాచార అధికారుల బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు, గడువు దాటినప్పటికీ సమాచారం ఇవ్వని అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు నిబంధనల మేరకు జరిమానా విధించేలా కఠినంగా వ్యవహరించాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంగల రవీందర్ తెలిపారు,సమాచార హక్కుచట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో అధికారులు,ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని కమిషనర్ పేర్కొన్నారు,ఈభేటీ సమాచార హక్కు చట్టం అమలుపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు.






## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**సదాశివనగర్, ఆగస్టు6 (జనంసాక్షి):**
తెలంగాణ సాంఘిక సంక్షేమ మర్కల్ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన కృషి, ఆయన చూపిన మార్గం, సమాజానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## భిక్కనూర్ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు

**తిప్పాపూర్ గ్రామంలో కలకలం ఇద్దరు చిన్నారులతో తండ్రి అదృశ్యం**

**ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలి పోలీసుల విజ్ఞప్తి**

**భిక్కనూరు ఆగస్టు 06 (జనంసాక్షి):**
భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన కోటిగళ్ల రాజశేఖర్ (36) తన ఇద్దరు కుమారులు ఆర్యన్ (12) అయాన్ (8) కలిసి ఆగస్టు 5వ తేదీ సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయి ఇప్పటివరకు తిరిగి రాకపోవడంతో గ్రామంలో ఆందోళన నెలకొంది, రాజశేఖర్ తల్లి కోటిగాళ్ల గంగవ్వ భిక్కనూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, అదృశ్యమైన తండ్రితో పాటు ఇద్దరు చిన్నారుల ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు, అదృశ్యమైన ముగ్గురు వ్యక్తులు ఎవరికైనా కనిపించిన వారి ఆచూకీ తెలిసిన వెంటనే భిక్కనూరు సబ్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 8712686154 నంబర్ కు సంప్రదించి సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు, ప్రజల అప్రమత్తతతోనే వీరి ఆచూకీ త్వరగా లభించే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు.







## వ్యసన రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా అవగాహన సదస్సు

**విద్యార్థులకు బ్రహ్మకుమారిస్ అవగాహన కార్యక్రమం**

**భిక్కనూరు ఆగస్టు 06 (జనంసాక్షి):**
భిక్కనూరు మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వ్యసన రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా వ్యసన ముక్తభారత్ కార్యక్రమాన్ని బ్రహ్మకుమారి పాఠశాల విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈసందర్భంగా బ్రహ్మకుమారి జయదీదీ, గంగలత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత మద్యం,పొగాకు, మత్తు పదార్థాలు వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటేనే జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడంతోపాటు సంతోషకరమైన ఆరోగ్యకరమైన జీవితం గడపగలరని విద్యార్థులకు వివరించారు, వ్యసనాల వల్ల వ్యక్తిగత, కుటుంబ సామాజిక జీవితాలపై కలిగే దుష్పరిమాణాలను తెలియజేస్తూ వాటికి దూరంగా ఉండాలని తెలిపారు, ఈక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రఘునాయక్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## ఆర్గుల్ గ్రామ శివారులో పందెం కోళ్ల జూదంపై పోలీసుల దాడి

**ఆర్గుల్ ఆగస్టు6 (జనంసాక్షి):**
జక్రాన్‌పల్లి మండలం ఆర్గుల్ గ్రామ శివారులోని ఓ వెంచర్‌లో పందెం కోళ్లతో జూదం ఆడుతున్న 10 మందిని పట్టుకుని, వారి నుంచి రూ.15,323 నగదు, రెండు కోడి పుంజులు, సెల్‌ఫోన్లు, రెండు కార్లు, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు జక్రాన్‌పల్లి పోలీసులు తెలిపారు.

## ఈ నెల 7న టీవీఎస్ ఎక్స్ఎల్ వాహనాల వేలం

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 6, ( జనం సాక్షి)**
కరీంనగర్ రూరల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పలు కేసుల్లో పట్టుబడిన రెండు టీవీఎస్ ఎక్స్ఎల్ ద్విచక్ర వాహనాల వేలం ఈ నెల7న నిర్వహించనున్నారు. భగత్‌నగర్‌లోని రూరల్ ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు వేలంపాట ప్రారంభ మవుతుందని రూరల్ ఎక్సైజ్ సీఐ (ఐ/సీ) విజయభాస్కర్ తెలిపారు. ఆసక్తిగల వారు నిర్ణీత సమయంలో హాజరై వేలంలో పాల్గొనాలని కోరారు.

## పాము కాటుతో మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**మల్లాపూర్, ఆగస్టు05(జనంసాక్షి)**
మల్లాపూర్ మండలం రత్నాపూర్ గ్రామంలో ఇటీవల పాము కాటుతో మృతిచెందిన కుటుంబ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే మల్లాపూర్‌లో ఉన్న మోడల్ స్కూల్ బ్రిడ్జి పనులపై స్పందించారు. బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడదని, పనులను వేగవంతం చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. విద్యార్థులు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయించడం తన ప్రాధాన్యత అని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు.



# కొండాపూర్ తెగిపోయిన చెరువును పరిశీలించిన సీపీ సాయి చైతన్య

**సిరికొండ, ఆగస్టు 6 (జనం సాక్షి):**
సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా తెగిపోయిన చెరువును నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారం సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. చెరువు తెగిపోయిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, అక్కడి పరిస్థితులను పోలీసు, రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు తెగిపోవడంతో వ్యవసాయ భూములు, రహదారులు దెబ్బతిన్న తీరును పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, కొన్ని చోట్ల రహదారులు కోతకు గురవుతున్నాయని సీపీ తెలిపారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వరద నీరు ప్రవహిస్తున్న వాగులు, చెరువులు, కల్వర్టులు, కోతకు గురైన రహదారులను దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. పోలీసు, రెవెన్యూ శాఖల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, పిల్లలను ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లనివ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగాబుధవారం ఉదయం చెరువుకు గండి పడిన సమాచారం అందిన వెంటనే స్పందించిన సిరికొండ ఎస్ఐ జె. రామకృష్ణ సేవలను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. గండి పడిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని స్థానిక ప్రజల సహకారంతో జేసీబీ, ట్రాక్టర్ల ద్వారా మొరం వేయించి గండిని పూడ్చేందుకు చేసిన ప్రయత్నాలను ప్రశంసించారు. వరద ఉధృతి పెరుగుతున్నప్పటికీ రాత్రంతా సంఘటన స్థలంలో ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం, ప్రజలను అప్రమత్తం చేయడం, ప్రమాద ప్రాంతాలకు ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసులు ప్రజలకు అండగా ఉండాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని సిబ్బందికి సీపీ ఆదేశించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే పోలీసు శాఖకు అత్యంత ముఖ్యమని ఆయన అన్నారు. సీపీ వెంట దర్పల్లి సీఐ భిక్షపతి, దర్పల్లి ఎస్ఐ, సిరికొండ ఎస్ఐ జె. రామకృష్ణ, పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.





# రౌడీషీటర్‌పై పీడీ యాక్ట్ అమలు..

**◆ఏడాది నిర్బంధానికి కలెక్టర్ ఉత్తర్వులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6( జనం సాక్షి)** కామారెడ్డి జిల్లాలో ప్రజలను బెదిరిస్తూ బలవంతపు వసూళ్లు, దోపిడీలు, క్రిమినల్ బెదిరింపులకు పాల్పడుతున్న రౌడీషీటర్ కాట్యాడ బాపురావు అలియాస్ బాపురావుపై తెలంగాణ ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం? 1986 (పీడీ యాక్ట్) కింద జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆశిష్ సంగ్వాన్ డిటెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం న్యాయ పరమైన నిర్బంధంలో ఉన్న నిందితుడికి నిజామాబాద్ సెంట్రల్ జైలులో అధికారులు ఉత్తర్వులు అందజేశారు. నిందితుడిపై గతంలో పలు క్రిమినల్ కేసులు నమోదుకాగా, ఇటీవల దేవన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో దోపిడీ కేసుతో పాటు గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు ఎక్స్‌టార్షన్, క్రిమినల్ బెదిరింపుల కేసుల్లో కూడా కీలక నిందితుడిగా ఉన్నాడు. జర్నలిస్టు పేరుతో ప్రజలను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడటం, ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం వంటి చర్యలతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన నేపథ్యంలో పీడీ యాక్ట్ అమలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, ప్రజల భద్రతకు భంగం కలిగించే దోపిడీలు, బలవంతపు వసూళ్లు, క్రిమినల్ బెదిరింపులు వంటి నేరాలకు పాల్పడే వ్యక్తులపై సాధారణ చట్టాలతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్‌ను కూడా కఠినంగా అమలు చేస్తామని హెచ్చరించారు. ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘవ్యతిరేక శక్తులపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.



## సీనియర్ పాత్రికేయుడు ఆశన్నకు మీడియా మిత్రుల ఘన నివాళి

**నిజాంసాగర్, ఆగస్టు 6 (జనంసాక్షి):**
నిజాంసాగర్ మండల సీనియర్ పాత్రికేయుడు ఆశన్న పార్థివ దేహానికి జిల్లా, మండల మీడియా మిత్రులు, జిల్లా సీనియర్ పాత్రికేయులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ, ఆశన్న గారు జర్నలిజం రంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వృత్తిపట్ల ఆయన చూపిన నిబద్ధత, నిజాయితీ, అంకితభావం యువ పాత్రికేయులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆశన్న మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేసిన వారు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.



## జయశంకర్ సేవలు చిరస్మరణీయం
### తహసీల్దార్ రవీందర్ రావు

**సిరికొండ, ఆగస్టు 6 (జనం సాక్షి):**
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండల తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి తహసీల్దార్ రవీందర్ రావు, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు, జీపీఓలు, జూనియర్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్నే అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు, జీపీఓలు, జూనియర్ అసిస్టెంట్లు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో పాటు మండల కేంద్రానికి వచ్చిన పలువురు ప్రజలు కూడా పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.





## పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

**పెద్ద కొడప్గల్ ఆగస్ట్ 06 (జనంసాక్షి):**
మండలంలోని పోచారం తాండ గ్రామంలో గురువారం మధ్యాహ్నం పట్టపగలు విద్యుత్ దీపాలు వెలుగుతూ దర్శనమిచ్చాయి. గత కొన్ని రోజులుగా నిరంతరంగా విద్యుత్ దీపాలు వెలుగుతున్నట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్తులకు వెలుగులు అందించాలని ప్రభుత్వం వేలాది రూపాయలు ఖర్చు చేస్తూ విద్యుత్ ను అందిస్తే స్థానిక అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ దుర్వినియోగం అవుతుంది. పగలు రాత్రి తేడా లేకుండా నిరంతరంగా వీధి దీపాలు వెలుగుతూ ఉండడంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృథా అవుతుంది. ఫలితంగా గ్రామ పంచాయతీకి వేలాది రూపాయల విద్యుత్ బిల్లు పెరుగుతుంది. ఇప్పటికే విద్యుత్ శాఖకు గ్రామ పంచాయతీలు లక్షలాది రూపాయలు బకాయిలు ఉన్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## వేములవాడ రూరల్ కాంగ్రెస్ కమిటీల ప్రకటన

**వేములవాడ రూరల్, ఆగస్టు 6 (జనంసాక్షి):**
వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచనల మేరకు వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల జాబితాను మండల కాంగ్రెస్ అధ్యక్షులు సోయినేని కరుణాకర్ గురువారం విడుదల చేశారు.

**మండల పరిధిలోని 16 గ్రామాలకు నూతనంగా నియమితులైన అధ్యక్షులు:**
అచ్చనపల్లి – దానే వేణు, బాలరాజుపల్లి – నాగుల నరసయ్య, వెంకటంపల్లి – పసునూరి పరశురాములు, చెక్కపల్లి – ఎడపల్లి నాగరాజు, నూకలమర్రి – పాలకుర్తి పరశురాములు, వట్టెంల – గుడిసె శంకర్, ఫాజుల్‌నగర్ – కొండవేని తిరుపతి, మర్రిపల్లి – చింతలకోటి రాజు, నాగయ్యపల్లి – సల్ల సురేష్, జయవరం – శెట్టిపల్లి మహేష్, మల్లారం –ఎల్లాల వెంకటరెడ్డి, హనుమాజిపేట్ – అవునూరి కార్తీక్, లింగంపల్లి –పుల్లూరి మహేష్, బొల్లారం – సుద్దాల కైలాసం, ఎదురుగట్ల – నరెడ్ల భూమి రెడ్డి, నమిలి గుండుపల్లి – బోడపట్ల వెంకటేశము. –ఈ సందర్భంగా మండల నాయకత్వం మాట్లాడుతూ నూతన కమిటీలు పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడానికి కృషి చేయాలని కోరారు.

## గంటల వ్యవధిలో అదృశ్యమైన బాలుని గుర్తింపు
### సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన కమ్మర్పల్లి ఎస్సై

**కమ్మర్పల్లి ఆగస్టు 06(జనంసాక్షి)**
మండల కేంద్రనికి చెందిన టేకు కృష్ణ ప్రసాద్,వయస్సు (15) తండ్రి సతీష్ ,గురువారం రోజున ఉదయం బయటకు వెళ్లి తిరిగి రాలేదని బాలుడి తల్లి ఫిర్యాదు చేయగా కమ్మర్పల్లి ఎస్సై సీహెచ్.సతీష్ కేసు నమోదు చేశారు. వెంటనే ఎస్ఐ సతీష్ దర్యాప్తులో భాగంగా సీసీ టీవీ ఆధారంగా బాలుడి యొక్క కదలికలను నిశితంగా పరిశీలించి ఆర్మూర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బాలుడు ఉన్నట్టు గుర్తించి బాలుని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. అదృశ్యమైన తమ కొడుకుని గంటల వ్యవధిలోనే సురక్షితంగా తమకు అప్పగించిన ఎస్సై,పోలీస్ సిబ్బంది కి బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేసులో చురుకుగా స్పందించిన కేసు ను త్వరగా చేదించిన కానిస్టేబుల్ నరేష్, దినేష్,హరీష్ లను కమ్మర్పల్లి ఎస్సై అభినందించారు.



### ప్రపంచ క్యాడెడ్ క్లాస్ సేయిలింగ్ ఛాంపియన్ షిప్ లో
## భిక్కనూరు చిన్నారి రిశ్విత

**ఫైనల్ లో స్వర్ణం సాధించాలని భిక్కనూరు ప్రజల ఆకాంక్ష**

**భిక్కనూరు ఆగస్టు 06 (జనంసాక్షి)**
భిక్కనూరు పట్టణ కేంద్రానికి చెందిన చిన్నారి సుంచనకోట రిశ్విత అద్భుత ప్రతిభ కనబరుస్తుంది,ఇటలీలోని ట్రెంటో ప్రావిన్స్ టోర్బోలె సుల్ గార్డా సరస్సుపై నిర్వహిస్తున్న 2026 అంతర్జాతీయ క్యాడేట్ క్లాస్ ప్రపంచ ఛాంపియన్ షిప్ పోటీల్లో జూలై 31 నుంచి ఆగస్టు 07 వరకు జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక యువ సైలింగ్ పోటీలో ప్రపంచంలోని పలు దేశాల నుంచి వచ్చిన యువ క్రీడాకారులతో పోటీపడుతూ చిన్నారి రిశ్విత ప్రతిరోజు తన ర్యాంకింగ్ ను మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగుతుంది, ఈ క్రమంలో ఏడు రోజులుగా కొనసాగుతున్న ఈఛాంపియన్ షిప్ లో గురువారం జరిగిన రేసులో రిశ్విత అద్భుత ప్రదర్శనతో బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకొని తెలంగాణ రాష్ట్రానికి కామారెడ్డి జిల్లాకు భిక్కనూరు గ్రామానికి గర్వకారణంగా నిలిచింది, శుక్రవారం జరిగే తుదిపోటీలు అత్యంత కీలకంగా మారాయి, ఫైనల్లో రిశ్విత అత్యుత్తమ




ప్రదర్శన చేసి స్వర్ణ పథకం సాధించాలని భిక్కనూరు గ్రామ ప్రజలు క్రీడాభిమానులు కుటుంబ సభ్యులు ఆకాంక్షిస్తున్నారు, చిన్న వయసులోనే అంతర్జాతీయ వేదికపై ప్రతిభ చాటుతున్న చిన్నారి రిశ్విత విజయ యాత్ర మరింత ఉన్నత శిఖరాలను చేరాలని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు, అంతర్జాతీయ స్థాయిలో భారత త్రివర్ణ పథకాన్ని రెపరెపలాడిస్తూ భిక్కనూరు పేరును ప్రపంచానికి పరిచయం చేస్తున్న రిశ్వితకు గ్రామ ప్రజలు అభిమానులు ముందస్తుగా అభినందనలు తెలియజేస్తూ ఫైనల్లో గోల్డ్ మెడల్ తో తిరిగిరావాలని శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో డయాలసిస్ బెడ్స్..మిషన్స్ 50కి పెంచాలి..

### - ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్జీ.వన్ ఏరియా హాస్పిటల్‌లో డయాలసిస్ యూనిట్లు సరిపోక కార్మికులు,వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే 50డయాలసిస్ బెడ్స్,యంత్రాలు పెంచాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా గోదావరిఖని,భూపాలపల్లిలో మాత్రమే డయాలసిస్ యూనిట్లు ఉన్నాయని,బెల్లంపల్లి,మందమర్రి,శ్రీరాంపూర్, 8వ కాలని, సెంటినరికాలనీల నుండి ప్రతిరోజూ వందలాది కిడ్నీ పేషెంట్లు వస్తున్నా,ఉన్న 5 మిషన్లు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత 12సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డయాలసిస్ యంత్రాలు తరచూ రిపేర్ కావడం వల్ల పేషెంట్లు అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు.పారిశ్రామిక కాలుష్యం వల్ల కిడ్నీ వ్యాధులకు గురవుతున్న కార్మికులకు వారి కుటుంభ సభ్యులకు సరైన నాణ్యతమైన వైద్యం అందించడం యాజమాన్య బాధ్యత అని పేర్కొన్నారు.
గుండె జబ్బులకు ట్రీట్మెంట్ ఇవ్వొచ్చు కానీ డయాలసిస్ చేయించుకోకపోతే కిడ్నీ పేషెంట్లు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో డయాలసిస్ బెడ్స్,మిషన్ల సంఖ్యను 50 వరకు పెంచాలని,12 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన పాత డయాలసిస్ యంత్రాలను వెంటనే మార్చాలని,సింగరేణి సి.ఎస్.ఆర్ నిధులు, డి.ఎం.ఎఫ్.టి నిధులను ఇతర ప్రాంతాలకు తరలించకుండా సింగరేణి కార్మికుల ఆరోగ్యం కోసం ఖర్చు పెట్టాలని,520 కోట్లతో నిర్మించిన గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో సింగరేణి కార్మికులు,వారి కుటుంబ సభ్యులకు 50 (ఐసియు) ప్రత్యేక బెడ్స్ ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని ఆయన సింగరేణి యాజమాన్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సింగరేణిలో



30-40 సంవత్సరాలు రక్తాన్ని చెమటగా మార్చి సంస్థకు కోట్లాది లాభాలు తెచ్చిన కార్మికుల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని మద్దెల దినేష్ యాజమాన్యాన్ని కోరారు. ఇట్టి డిమాండ్లు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..

### బి-పవర్ ప్లాంట్, ఈఎస్ఐ ఆస్పత్రి, ఆర్ఓబీల నిర్మాణంపై సీఎస్‌తో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ చర్చ..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఎమ్మెల్యే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చించారు.నియోజకవర్గంలో ప్రతిపాదిత 1.800 మెగావాట్ల పవర్ ప్లాంట్ నిర్మాణం,ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు, రైల్వేలకు సంబంధించిన రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్ఓబీలు) నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరై పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ప్రస్తావించిన అంశాలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి అభివృద్ధి పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

### మేకల సమ్మయ్య యాదవ్..బొడ్డు రవీందర్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నియోజకవర్గంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమ నాయకులు బొడ్డు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అందించిన సిద్ధాంత బలం, మార్గదర్శకత్వం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణదాసు మారుతి, నీరటి శ్రీనివాసు, దొమ్మేటి వాసు, కొలుగూరి సాయి, కోడి రామకృష్ణ, కిరణ్‌జీ, పాలడుగుల కనకరాజు, ప్రేమ్‌కుమార్, కొమురయ్య,హరికృష్ణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్‌కు ఘన నివాళులర్పించారు.

# జూలై మాసానికి ఉత్పత్తిని ప్రకటించిన ఆర్ఎఫ్‌సీఎల్..

### - ప్లాంట్ 75,391 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి..
### - 7 రాష్ట్రాలకు యూరియా సరఫరా..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఆర్ఎఫ్‌సీఎల్ అనేది నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎల్), ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ (ఈఐఎల్),ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎఫ్‌సీఐఎల్) సంయుక్త భాగస్వామ్య సంస్థ.ఇందులో ఎన్ఎఫ్ఎల్, ఈఐఎల్ సంస్థలు ఒక్కో సంస్థ 26శాతం ఈక్విటీ వాటాను కలిగి ఉండగా, ఎఫ్‌సీఐఎల్‌కు 11శాతం ఈక్విటీ కేటాయించారు.అలాగే తెలంగాణ ప్రభుత్వం 11శాతం ఈక్విటీ భాగస్వామ్యాన్ని కలిగి ఉంది.రామగుండం యూనిట్ 2021 మార్చి 22న వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించింది.ప్రస్తుతం ప్లాంట్‌లో తయారవుతున్న వేపపూత (నీమ్ కోటేడ్) యూరియా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీఘడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు.జూలై 2026లో ప్లాంట్‌లో 75,391 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి చేయబడగా, 74,858.58 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేశారు.ఇందులో తెలంగాణకు 31,159.44 మెట్రిక్ టన్నులు,ఆంధ్రప్రదేశ్‌కు 5,652.63 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 24,488.55 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 13,557.96 మెట్రిక్ టన్నులు సరఫరా చేశారు.ఏప్రిల్ నుండి జూలై 2026 వరకు ఆర్ఎఫ్‌సీఎల్ మొత్తం 3,78,143 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేయగా, అందులో 2,07,294.12 మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి సరఫరా చేసింది.‘ఈ సందర్భంగా ఆర్ఎఫ్‌సీఎల్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న కేంద్ర రసాయనాలు అండ్ ఎరువుల మంత్రిత్వ శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం,సంబంధిత అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





## నీళ్లు..నిధులు..నియమాకాల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి జయశంకర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ కోసం జీవితాన్ని దారపోసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ అని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు.ఆచార్య జయశంకర్ జయంతి పురస్కరించుకొని గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె.అరుణశ్రీతో కలిసి ఆయన ఛాయాచిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రా పాలకులకు వ్యతిరేకంగా నీళ్ళు, నిధులు, నియామకాల కోసం పోరాటం చేస్తూ ఎందరో ఉద్యమకారులను తయారు చేసి రాష్ట్రం సిద్ధించడానికి ఆయన కారకులయ్యారని అన్నారు.తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఆయన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మన మధ్య లేకపోవడం పెద్ద లోటు అని ఆయన అన్నారు.ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ఆయనకు మనం అర్పించే ఘనమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా సిఓలు, నగర పాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమిషనరేట్ పోలీస్ కార్యాలయంలో కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు.ముందుగా జయశంకర్ జయంతి చిత్రపటానికి నివాళులర్పించిన రామగుండం పోలీసు కమిషనర్, అధికారులు, సిబ్బంది తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటిచెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా రామగుండము పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటం వద్ద పూలను వుంచి తమ నివాళులను ఆర్పించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు.తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమంలో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని తెలిపారు.ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు.ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్‌లు దామోదర్, రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఆర్‌జీ-1 ఏరియాలో కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి వేడుకలను సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఆర్‌జీ-1 ఏరియా జిఎం కార్యాలయ సమావేశం హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై,ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిఎం డిలలిత్‌కుమార్ మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి. ముల్కీ ఆందోళన,1969 ఉద్యమం,2009ఉద్యమాల్లో క్రియాశీలం గా పాల్గొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతిగా పనిచేస్తూ, విద్యా సంస్కరణల్లో కూడా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు. జి.ఎం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, ఏఐటియుసి జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, డిజియం (ఫైనాన్స్) ధనలక్ష్మిభాయి, సీనియర్ పి.ఓ.హనుమంతరావు, అధికారులు వేణు, వీరారెడ్డి జిఎం ఆఫీస్ సిబ్బంది,పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ పోటీలకు సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు..

**గోదావరిఖని, జనంసాక్షి :**



ఈ నెల 7,8వ తేదీలలో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనున్న కిడ్స్ అథ్లెటిక్స్ పోటీలలో సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు అనుషార 60 మీటర్ల పరుగుపందెంలో, సాయి అమర్త్య లాంగ్ జంప్ విభాగంలో పాల్గొననున్నట్టు పాఠశాల హెచ్‌ఎం విజయానంద్ తెలిపారు. అథ్లెటిక్స్‌లో చక్కటి ప్రతిభ కనబరుస్తున్న ఆరాధ్య, విజయాంశ్, కోచ్ సుదేష్‌ను పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ నెల 2న జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారని విజయానంద్ తెలిపారు.

### విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలి

**- రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి..**

**గోదావరిఖని, జనంసాక్షి :**



విద్యుత్ ప్రమాదాలు నివారించడానికి వేలాడుతున్న విదుత్ తీగలను వెంటనే సరి చేయాలని ఎన్‌పిడిసిఎల్ అధికారులకు రామగుండం నగర మేయర్ ఆదేశాలు జారీ చేశారు. వార్డు సందర్శనలో భాగంగా గురువారం ఏడవ డివిజన్ పరిధిలోని జీఎం కాలనీలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ), కమిషనర్ జె.అరుణ్‌శ్రీ స్థానిక కార్పొరేటర్ వేగోలపు రమాదేవి-శ్రీనివాస్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్‌తో పాటు కాలనీవాసులు చేతికి అందేంత దూరంలోనే విద్యుత్ తీగలు ఉండడం వలన వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే మేయర్ సంబంధిత ట్రాన్స్‌కో ఎఇకి ఫోన్ చేసి సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కారం కావాలని ఆదేశించారు. అవసరమైన పక్షంలో నగర పాలక సంస్థ వీధి దీపాల నిర్వహణ సిబ్బంది కూడా సహకరిస్తారని అన్నారు.

ఏడవ డివిజన్‌లో కాలువలు, రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నాయని అన్నారు. కాలువల్లో యంత్రాల సహాయంతో పూడిక పనులు నిర్వహిస్తున్నామని త్వరలోనే అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్‌ఎసి) జె.అరుణశ్రీ మాట్లాడుతూ వార్డు సందర్శనలో దృష్టికి వచ్చిన సమస్యలన్నీ నమోదు చేసుకొని పరిష్కరించడం జరుగుతున్నదని అన్నారు. ఏడవ డివిజన్ లో ప్రదానమైన కాలువలు, రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్, ఇఇ శాంతిస్వరూప్, టిపిఎస్ నవీన్, ఎఇలు అన్వేష్,మనోజ్,నరేష్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## నివాస స్థలాలు ఇప్పించాలని తహశీల్దార్‌కు జర్నలిస్టులు వినతి

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 06, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండలంలోని జర్నలిస్టులందరికి నివాస స్థలాలు కేటాయించాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట తహశీల్దార్ సుజతకు జర్నలిస్టులు గురువారం వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులకు నివాస స్థలాలు ఇప్పించాలని అప్పటి మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్‌కు, కలెక్టర్‌కు, ఆర్డీవోకు, తహశీల్దార్‌కు పలుమార్లు వినతి పత్రములు ఇచ్చినా ఇప్పటివరకు ఎల్లారెడ్డిపేట జర్నలిస్టులకు నివాస స్థలాలు కేటాయింపు జరగలేదని గంభీరావుపేట, ముస్తాబాద్, సిరిసిల్ల, వేములవాడ తదితర మండలాలలో జర్నలిస్టులకు ప్రభుత్వం నివాస స్థలలతో పాటు ఇల్లు మంజూరు చేయగా వారు ఇల్లు నిర్మించుకున్నారని ఈ సందర్భంగా జర్నలిస్టులు తహశీల్దార్‌కు విన్నవించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సర్వే నెంబర్లతో కూడిన ప్రభుత్వ భూముల వివరాలను వారు తహశీల్దార్‌కు అందజేశారు. ఎల్లారెడ్డిపేట సీనియర్ జర్నలిస్టులు నిమ్మబాలచందర్‌రెడ్డి, ఎదురుట్ల మత్తయ్య, బండారి బాల్‌రెడ్డి, శ్యామంతుల అనిల్, ఓగ్గు బాలరాజు యాదవ్, కొండ్లెపు జగదీష్, ఎండి లతీఫ్, చంద్రమోహన్‌రెడ్డి, షరీఫ్, శ్రీధర్‌గౌడ్‌లు తహశీల్దార్ సుజాతను కలిసి వినతి పత్రం అందజేశారు.

### బిఆర్‌ఎస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతి నిర్వహణ

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 06, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి, ప్రజా యుద్దనౌకా గద్దర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల నాయకులు తిమ్మాపూర్ సర్పంచ్, బిఆర్‌ఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొపెసర్ జయశంకరత్ త్యాగలు ఉద్యామానికి అందించిన సిద్దాంతపరమైన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు తెలంగాణ సమాజానికి దిశానిర్దేశం చేశాయని అన్నారు. అలాగే ప్రజల కోసం పాటను ఆయుధంగా మార్చి సామాజిక చైతన్యాన్ని కలిగించిన గద్దర్ సేవలను కొనియాడారు. ప్రజా సమస్యలను కళారూపాల ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన మహానుభావుడిగా గద్దర్ నిలిచారని తెలిపారు. వారి ఆశాయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంఘాం అధ్యక్షులు ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, సర్పంచ్ ఎనుగందుల నరిసింహాలు, ఉపసర్పంచ్ బంధారపు బాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఏలుసాని మోహన్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, మీసం రాజ్యం, అజ్జు, దూస శ్రీను, నల్లమందు బాలయ్య, బాధ రమేష్, జుబేర్‌లు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ మెడికల్ క్యాంపు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 06, (జనంసాక్షి) :
ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం ఎస్సీ కాలనీలో మెడికల్ క్యాంపు సర్పంచ్ అందె సుభాష్, ఉపసర్పంచ్ జజ్జరి దేవేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తెలిపారు. కాలనీవాసులకు టెస్టులు చేసి ఉచితంగా మందులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.





## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

**- ఆల్ఫోర్స్ లో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు**

**- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

**సుల్తానాబాద్,ఆగస్టు 06(జనంసాక్షి) :**
సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగకు తెలంగాణలో ప్రత్యేక స్థానం ఉందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో బోనాల పండుగను విద్యార్థులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవంగా భావించే బోనాల పండుగను ఆషాడమాసంలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి కుటుంబం సుఖ సంతోషాలు, ఆరోగ్యంతో పాటు ఐశ్వర్యం కలగాలని ప్రార్థిస్తారని తెలిపారు. గతంలో హైదరాబాదుకు పరిమితం అయిన బోనాల పండుగకు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు రావడంతో ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. మహిళలు సాంప్రదాయ వస్త్రధారణతో, అలంకరించిన బోనాలను తలపై మోసుకుంటూ ఊరేగింపుగా ఆలయాలకు తీసుకెళ్తారని, పోతరాజు నృత్యాలు, డప్పు వాయిద్యాలు, జానపద నృత్యాలు, బోనాల ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయనీ అన్నారు. రాష్ట్ర ప్రజలందరినీ ఒకే వేదికపై తీసుకువచ్చే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్తుందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు తెలిపేందుకే పాఠశాలలో ప్రతిఏటా బోనాలను నిర్వహించి విద్యార్థులను చైతన్య చైతన్య పరుస్తున్నామన్నారు. పోతరాజు,అమ్మవారి వేషధారణలో విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు,అధ్యాపక బృందం,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## లో వోల్టేజి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం



**సుల్తానాబాద్,ఆగస్టు 06(జనంసాక్షి) :**



గత కొంతకాలంగా లో వోల్టేజీ సమస్యతో బాధపడుతున్న రెండోవార్డ్ ప్రజలకు పెట్టకేలకు ఆ సమస్య పరిష్కారమైంది. మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు రజక్ నగర్‌లో గత కొంతకాలంగా ఎదురవుతున్న విద్యుత్ లో వోల్టేజ్ సమస్య మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,వార్డు కౌన్సిలర్ గాజుల రాజమల్లు ఆధ్వర్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు కొరకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కందునూరి సమత కుమార్,విద్యుత్ శాఖ ఫోర్‌మెన్ మామిడి శంకరయ్య పటేల్ పాల్గొన్నారు.





# పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**
పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య తిథిగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ 1969 లో తెలంగాణ ఉద్యమంలో అంతకుముందు, ముల్కీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎంతో కృషి చేశారని,ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు ఎన్నో పుస్తకాలు రచించిన ఆయన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు జూన్ 11, 2011 నా మరణించడం బాధాకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్,సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం,అకౌంటెంట్ నాగమణి,జూనియర్ అసిస్టెంట్లు జనార్దన్,రమాకాంత్,సురేందర్,వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జయశంకర్ కు ఘన నివాళులు

**సుల్తానాబాద్,ఆగస్టు 06(జనంసాక్షి) :**
నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతీక, తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని గురువారం విద్యార్థి జేఏసీ నేత మాజీ ఎంపిటిసి సూర శ్యామ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గర్రెపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, సూర శ్యామ్,మాట్లాడుతూ,జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధననే లక్ష్యంగా, ఏకైక ఎజెండాగా చేసుకుని ఉద్యమించిన మహనీయుడు జయశంకరని కొనియాడారు.భవిష్యత్ తరాలకు జయశంకర్ స్ఫూర్తిని అందించాలనే సంకల్పంతో జయశంకర్,జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు.వ్యవసాయ విశ్వవిద్యాలయానికి, భూపాలపల్లి జిల్లాకు ప్రొఫెసర్ జయశంకర్ పేరును నామకరణం చేయడంతో పాటు, ప్రతి ఏడాది జయశంకర్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా గొప్ప నిర్ణయం తీసుకున్నారన్నారు. జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని,ఆయన చూపిన మార్గంలో పయనించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాలన్నారు.తెలంగాణ ఉద్యమకారులు మాజీ ఎంపిటిసి సూర శ్యామ్ ఆధ్వర్యంలో జరిగిన,ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ సర్పంచ్ బోయిని రాజ మల్లయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, తిప్పారపు దయాకర్,క్యాదాసి చంద్రమౌళి, మొ లుగురి అంజయ్య గౌడ్, మాజీ ఎంపిటీసీ సభ్యులు శీలం శంకర్,గుర్రాల శ్రీనివాస్,కొయ్యడ అరుణ్,గుడిపాటి శ్రీనివాస్, కలవల ఓదేలు,ఫకీర్,బోయిన శ్రీనివాస్,వేయికళ్ల నరేందర్,శేఖర్,ఆరెపల్లిసరేష్,పొన్నం సంపత్ గౌడ్,కుమార్ బాబు,తాత సదానందం,కన వేని సతీష్,తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ దిక్సూచి పెద్దపల్లి మాజీఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ ఒక దిక్సూచి లాంటివాడని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. జయశంకర్ 92వ జన్మదిన వేడుకలను పెద్దపల్లిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం సాగునీరు, తాగునీరు, నిధులు- నియామకాల్లో ఏవిధంగా వివక్షతకు గురి అయ్యిందో ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపి గొప్ప నాయకుడుగా ప్రొఫెసర్ జయశంకర్ చరిత్రలో నిలిచిపోయాడన్నారుఈ సందర్భంగా ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి మనోహర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, బి ఆర్ ఎస్ నాయకులు పెంచాల శ్రీధర్, పూదరి చంద్ర శేఖర్, రేవల్లి స్వామి,బాలసాని ఈశ్వర్ గౌడ్,కిషోర్,కాసిపాక వాసు,మొక్షిం, కుంభం రాజు,బాబా మనోజ్,సంతు,రాకేష్, కుంట శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి



**పెద్దపల్లి,ఆగస్టు 06 (జనంసాక్షి) :** బుధవారం అంతర్గాం దగ్గరలోని గోదావరి నదిలో ప్రమాద వశాత్తు మరణించిన కూన రాజకుమార్ కుటుంబ స భ్యులను పెద్దపల్లి మున్సిపల్ మాజీలి చైర్పర్సన్ దాసరి మమతారెడ్డి పరామర్శించారు. మృతుడి భార్య తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన అఖిలను, వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ఆమె వెంట మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు ముత్యాల రాజయ్య, గ్రామస్తులు ఉన్నారు.

# సోలార్ ప్లాంట్ పనులు 15 రోజుల్లో పూర్తి చేయాలి కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- నూతన గ్రంథాలయాన్ని త్వరగా పాఠకులకు అందుబాటులోకి తీసుకురావాలి**

**- రాఘవపూర్ సోలార్ ప్లాంట్, పెద్దపల్లి నూతన గ్రంథాలయ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంట్ సబ్‌స్టేషన్ వద్ద పెండింగ్‌లో ఉన్న పనులను 15 రోజుల్లో పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅధికారులను ఆదేశించారు.బుధవారం జిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షరాఘవపూర్ గ్రామంలోని సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను, అనంతరం పెద్దపల్లి పట్టణంలో నిర్మాణంలో ఉన్న నూతన గ్రంథాలయ భవనాన్ని పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రాఘవపూర్ సోలార్ విద్యుత్ ప్లాంట్‌కు సంబంధించిన సబ్‌స్టేషన్ వద్ద మిగిలిన అన్ని పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, రానున్న 15 రోజుల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రాజెక్టును వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.అనంతరం నూతన గ్రంథాలయ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠకులు, విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు అవసరమైన అన్ని సౌకర్యాలతో గ్రంథాలయాన్ని త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడరాదని, మంజూరైన నిధుల పరిమితుల్లోనే అన్ని పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అన్ని పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.సి.ఓ శ్రీ మాల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్

**- విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు భీమోజు సురేందర్..**

**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**
నాలుగు కోట్ల ప్రజలలో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు భీమోజు సురేందర్ పేర్కొన్నారు.గురువారం జిల్లా కేంద్రం లోని ఆర్ కే గార్డెన్ లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు ముఖ్యతిథిగా హాజరై పలువురు సంఘం నాయకులతో కలిసి జయశంర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్ మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని సమైక్యవాదుల చేతిలో నలిగిపోతున్న తెలంగాణను కాపాడుకోవాలనే దృక్పథంతో జయశంకర్ సిద్ధాంతం రూపొందించారని అన్నారు.తెలంగాణ సిద్ధాంతకర్తగా,ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని కొనియాడారు.ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలో జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాలోజు చారి,జిల్లా బీసీ సంఘం నాయకులు తాడూరి శ్రీమాన్,బొద్దుపల్లి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు నాగుల మల్యాల ప్రసాద్, కార్యదర్శి నూతి రవీందర్,మండల అధ్యక్షులు రామోజు నరసింహాచారి,ప్రధాన కార్యదర్శి వాడకాపురం రమేష్,మాణిక్ చారి,కోటయ్య,రామ్మూర్తి చారి,రమేష్ చారి,భాస్కర్,ధనుంజయ్ చారి,తదితర విశ్వబ్రాహ్మణ మహిళలు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో వైభవంగా నిర్వహించిన పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓలు

**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**
తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీఎన్జీవోస్,) రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ జన్మదినాన్ని పురస్కరించుకుని టీఎన్జీఓ సంఘం పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి, పెద్దపల్లిలో సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులు మరియు అవసరమైన వారికి అరటిపండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ అధ్యక్షత వహించగా, పలు కార్యవర్గ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనతో పాటు సామాజిక సేవలోనూ ఎల్లప్పుడూ ముందుండే నాయకుడు మారం జగదీశన్న అని కొనియాడారు. ఆయన జన్మదినాన్ని ఆర్భాటాలకు దూరంగా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.భవిష్యత్తులో కూడా ప్రజా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులు, వారి సహాయకులకు అరటిపండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేసి జగదీశన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళ ప్రజా, ఉద్యోగ సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.అనంతరం జగదీశన్న జన్మదిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీధర్ జిల్లా సంఘ నాయకులు కొమురయ్య, మహేందర్ రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, వివిధ యూనిట్ల బాధ్యులు పురుషోత్తం రెడ్డి, సందీప్ రావు భాగ్యమ్మ, రాజిరెడ్డి, రాజాప్రసాద్, రామచంద్రం, సుధాకర్ రెడ్డి, తనూరాయ్, అఖిల్,సాయి,వినయ్, వరప్రసాద్ కార్యవర్గ సభ్యులు,ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్టీయు టెట్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, డీఈవో

**జగిత్యాల బ్యూరో ఆగస్టు 6(జనంసాక్షి)**

స్టేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) స్టడీ మెటీరియల్ ను గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ సత్య ప్రసాద్, డీఈవో వేర్వేరుగా గురువారం తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. 2028 ఆగస్టు 31 లోపు ఉపాధ్యాయులందరూ టెట్ పాస్ అవడం తప్పనిసరి అని సుప్రీంకోర్టు రూలింగ్ ఇచ్చిన నేపథ్యంలో (ఎస్టీయు) ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిష్ణాతులైన ఉపాధ్యాయ విషయ నిపుణులతో మెటీరియల్ రూపొందించడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి (డి ఈ ఓ) కే.రాము అన్నారు. జిల్లాలో ఇంకా 522 మంది ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణత కావలసి ఉందని, ఈ మెటీరియల్ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.. ఉపాధ్యాయులందరూ ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ , డీఈవో ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, పాలెపు శివరామకృష్ణ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీర్గంచ రవీందర్, జిల్లా కోఆర్డినేటర్ చిప్ప సత్యనారాణ, జిల్లా సైన్స్ ఆఫీసర్ మచ్చ రాజశేఖర్, వంశీ, కోరుట్ల మండల ప్రధాన కార్యదర్శి అన్నం మహేష్ ఉన్నారు..





## మండలంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**మల్యాల ఆగస్టు 6 (జనం సాక్షి)**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో,మండల కేంద్రంలోని అంగడి బజార్లో మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ చేసిన కృషి, త్యాగం మరువలేనిదని ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి కార్యాలయ సిబ్బంది,మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు, సభ్యులు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.





## ఆగస్టు 10 నాటికి సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలి

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**- పీఎం కుసుమ్ పథకం కింద 1 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను త్వరగా వినియోగంలోకి తీసుకురావాలి**

**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పీఎం కుసుమ్ పథకం కింద నిర్మించిన 1 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్‌కు సంబంధించిన మిగిలిన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి ఆగస్టు 10 నాటికి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పీఎం కుసుమ్ పథకం కింద ఏర్పాటు చేసిన 1 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి ప్రారంభానికి అవసరమైన విద్యుత్ కనెక్షన్లు, సాంకేతిక ప్రక్రియలను వెంటనే పూర్తి చేసి ఎలాంటి జాప్యానికి తావు లేకుండా ఆగస్టు 10 నాటికి ప్లాంట్‌ను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఇటువంటి సోలార్ ప్రాజెక్టులు కీలకమని పేర్కొన్న కలెక్టర్, ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూనే మిగిలిన అన్ని ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాముడు, పీఏసీఎస్ చైర్మన్ రాంచందర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి,పీఏసీఎస్ సీఈవో కోలేటి శ్రీనివాస్,సంబంధిత శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు**

**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**

జిల్లాలో నిర్వహించు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని లిఅదనపు కలెక్టర్ బి. శ్రీరాములులి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు,సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. స్వాతంత్ర వేడుకల డయాస్ ,సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. వేడుకల వద్ద ఏ.ఎన్.ఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిబిరాలు, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను సిద్ధం చేసి అందజేయాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం,ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందీగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్,సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగ నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రత్యేక జాబ్ మేళా

**జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్**

**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**


పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ దివ్యాంగ యువతీ, యువకుల కోసం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో,యూత్ 4 జాబ్స్ ఫౌండేషన్ సహకారంతో ఆగస్టు 12న ప్రత్యేక ఉద్యోగ ఎంపిక శిబిరం (జాబ్ మేళా) నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ది వ్యాంగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ప్రముఖ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. రిటైల్, ఐటీ / ఐటీఈఎస్, హాస్పిటాలిటీ, బ్యాంకింగ్, తయారీ (మ్యానుఫ్యాక్చరింగ్, ఈ-కామర్స్ రంగాల్లో ఉద్యోగాల అందుబాటులో ఉన్నాయని, రిటైల్ అసోసియేట్, సేల్స్ అసోసియేట్, క్యాషియర్, కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, స్టోర్ ఎగ్జిక్యూటివ్ / స్టోర్ సూపర్వైజర్, ఇన్వెంటరీ అసోసియేట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్, టెక్నికల్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్, బీపీఓ / ప్రాసెస్ అసోసియేట్, హెల్ప్ డెస్క్ ఎగ్జిక్యూటివ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, గెస్ట్ రిలేషన్స్ ఎగ్జిక్యూటివ్, హౌస్ కీపింగ్ అసోసియేట్, ఫుడ్ ఉ బేవరేజ్ సర్వీస్ అసోసియేట్, బ్యాంకింగ్ కస్టమర్ సర్వీస్ ఆఫీసర్, రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్, బ్యాక్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, ప్రొడక్షన్ అసోసియేట్, మెషిన్ ఆపరేటర్, క్వాలిటీ ఇన్‌స్పెక్టర్, ప్యాకింగ్ అసోసియేట్, వేర్‌హౌస్ అసోసియేట్, పికర్ ఉ ప్యాకర్, డెలివరీ అసోసియేట్, ఇన్వెంటరీ ఎగ్జిక్యూటివ్, లాజిస్టిక్స్ కోఆర్డినేటర్, ఆర్డర్ ప్రాసెసింగ్ ఎగ్జిక్యూటివ్ తదితర ఉద్యోగ హోదాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఉపాధి కల్పనాధికారి సూచించారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలని, 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తిచేసి ఉండాలని, శారీరక వైకల్యం, వినికిడి లోపం, స్వల్ప చూపు లోపం ఉన్న దివ్యాంగులు అభ్యర్థులు అర్హులని, ఉద్యోగ ప్రదేశం హైదరాబాద్ లో ఉంటుందని, ఇంటర్వ్యూకి హాజరయ్యే అభ్యర్థులు బయోడేటా (రెజ్యూమ్), సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు,విద్యార్హత ధృవీకరణ పత్రాలు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకుని ఆగస్టు 12వ తేదిన బుధవారం రోజున ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో హాజరుకావాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441, 9281408587, 7330637711 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలి: అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

- యువత మాదకద్రవ్యాలు, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించి,'నషా ముక్తి భారత్' పోస్టర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని లిఅదనపు కలెక్టర్ శ్రీరాములులి పిలుపునిచ్చారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు, బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నషా ముక్తి భారత్' పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేసి నిరంతరం పోరాటం చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నషా ముక్తి భారత్' (డ్రగ్స్ రహిత భారత్) పోస్టర్‌ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన, వ్యసన రహిత సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ మేరకు కలెక్టరేట్ అధికారులు, సిబ్బందితో కలిసి నషా ముక్తి భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ,జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, సిపిఓ రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మారం జగదీశ్వర్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

◆ ఉద్యోగుల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాయకుడు మారం జగదీశ్వర్

◆ టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ◆ అనాథ చిన్నారులకు విద్యా సామగ్రి పంపిణీ



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 6 (జనంసాక్షి) :** టీ ఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం రోజు కరీంనగర్ టీఎన్జీవోల కమ్యూనిటీ హాల్లో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించడంతో పాటు ఉద్యోగుల స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం గర్ల్స్ కళాశాల సమీపంలోని అనాథ చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, విద్యా సామగ్రిని పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, మార్గదర్శిగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ఆచరణలో కొనసాగిస్తూ, ఉద్యోగుల హక్కులు, ఆత్మగౌరవం, సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడు మారం జగదీశ్వర్ అని కొనియాడారు. "ఇడ్లీ?సాంబార్ గో బ్యాక్" ఉద్యమం, జి.ఓ. 610 అమలు కోసం పోరాటం, హైదరాబాద్ ఫ్రీజోన్ వ్యతిరేక ఉద్యమం వంటి అనేక దశల్లో తెలంగాణ ఉద్యమం ప్రజల్లో చైతన్యం నింపి రాష్ట్ర సాధనకు దోహదపడింది. ఆ ఉద్యమానికి సిద్ధాంత బలాన్ని అందించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అయితే, తెలంగాణ ఏర్పడిన తరువాత ఉద్యోగుల హక్కుల సాధన కోసం అదే ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుతున్న నాయకుడు మారం జగదీశ్వర్ అని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజునే ఉద్యోగుల ఉద్యమ రథసారథి మారం జగదీశ్వర్ జన్మదినం రావడం తెలంగాణ ఉద్యోగులకు ఒక విశిష్టమైన సందర్భంగా భావిస్తున్నామని తెలిపారు. జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిస్తూ, రక్తదాన శిబిరాలు, అనాథ చిన్నారులకు విద్యా సామగ్రి పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జగదీశ్వర్ నాయకత్వంలో ఉద్యోగుల ఐక్యత మరింత బలోపేతం కావాలని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా ప్రధాన కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, స్వయంగా రక్తదానం చేయగా, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల నాయకులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, ఎల్ల అరవింద్ రెడ్డి, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, ఒంటెల రవీందర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, గంగారపు రమేష్, హర్మీందర్ సింగ్ ప్రభాకర్ రెడ్డి మారుపాక రాజేష్ భరద్వాజ్, శ్రీమాన్ రెడ్డి, పోలు కిషన్, నాగరాజు, శారద, సునీత, సరిత, సుస్మిత, శైలజ, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, ప్రధాన కార్యదర్శి శంకర్ తో పాటు హాస్పిటల్ సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

### జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 06 (జనంసాక్షి);** తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు.గురువారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి అధికారులు,పోలీస్ సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు.ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు.ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం,స్ఫూర్తిదాయకమన్నారు.ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు, సి.ఐ మొగిలి, ఆర్.ఐ లు సురేష్,రమేష్, ఏ. ఓ.,ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, కార్యాలయ సూపరింటెండెంట్ లు,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో పోలీసుల తనిఖీలు

**మల్యాల ఆగస్టు 6 (జనం సాక్షి)** నూకపెల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో గురువారం సీఐ రాజ్ కుమార్,ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు డాగ్ స్క్వాడ్ తో విస్తృతంగా తనిఖీలు చేశారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తనిఖీలు నిర్వహించినట్లు సీఐ తెలిపారు.పోలీసులు,డాగ్ స్క్వాడ్ సిబ్బంది, బ్లూకోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## దులూరు యు పి ఎస్ పాఠశాలలో బోనాల పండుగ

### బోనం ఎత్తిన సర్పంచ్ రజియా బేగం

**కథలాపూర్ ఆగస్టు 6 (జనం సాక్షి )** కథలాపూర్ మండలంలోని దులురు గ్రామంలో గురువారం రోజున యుపిఎస్ స్కూల్లో బోనాల పండుగ నిర్వహించడం జరిగింది



ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ రజియా బేగం అజీమ్ బోనం ఎత్తుకొని కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. బోనాల కార్యక్రమంలో పాడి వేషాలు పోతురాజుల వేషాలు నాస్పతి కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, శారద దేవమ్మ నల్ల పద్మ తదితరులు మరియు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నడం జరిగింది.

## కరీంనగర్ అభివృద్ధిపై రాష్ట్ర ఉన్నతాధికారులతో మేయర్ కొలగాని శ్రీనివాస్ కీలక సమావేశాలు

❍మౌలిక వసతులు, రోడ్లు, రైల్వే ఓవర్‌బ్రిడ్జి, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

❍ సానుకూలంగా స్పందించిన అధికారులు

**కరీంనగర్ బ్యూరో ఆగస్టు 6 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరాన్ని ఆధునిక, ప్రణాళికబద్ధమైన, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కలిగిన ఆదర్శ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ హైదరాబాద్‌లోని మున్సిపల్ పరిపాలన శాఖ కార్యాలయాల్లో రాష్ట్ర ఉన్నతాధికారులతో వరుసగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిపాలన శాఖ ప్రధాన కార్యదర్శి, కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డా. టి.కె. శ్రీదేవి తో పాటు డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, ఇంజినీర్-ఇన్-చీఫ్ తదితర ఉన్నతాధికారులను కలిసి కరీంనగర్ నగర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాల పై సుదీర్ఘంగా చర్చించారు. మేయర్ నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు అవసరమైన ప్రత్యేక నిధులు, పరిపాలనా అనుమతులు, సాంకేతిక సహకారం అందించాలని కోరారు. సమావేశంలో ముఖ్యంగా నగరంలోని ఆర్ ఒ బీ రోడ్లకు అత్యవసర ప్యాచ్‌వర్క్స్ పునరుద్ధరణ పనులు, తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వేగవంతం చేయడం, అప్రోచ్ రోడ్లు, కల్వర్టుల నిర్మాణం, విలీన గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైప్‌లైన్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య వసతులు, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ విస్తరణ, లోతట్టు ప్రాంతాల్లో వరద నివారణ చర్యలు, స్మార్ట్ సిటీ,యూఐడీఎఫ్ పనులను వేగవంతం చేయడం, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, ట్రాఫిక్ నిర్వహణ, పట్టణ సుందరీకరణ వంటి అంశాలను ప్రస్తావించారు. అదేవిధంగా టౌన్ ప్లానింగ్ విభాగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించిన మేయర్, ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, అక్రమ నిర్మాణాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, భవిష్యత్ నగర విస్తరణను దృష్టిలో ఉంచుకొని సమగ్ర మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని డీటీసీపీ అధికారులను కోరారు. ఇంజినీరింగ్ విభాగంలో సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, జూనియర్ ఇంజనీర్ తదితర ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు, అభివృద్ధి పనుల అమలు వేగవంతం చేసేందుకు అవసరమైన సాంకేతిక సిబ్బందిని నియమించాలని ఈఎన్సీ దృష్టికి తీసుకెళ్లారు. విలీన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అక్కడ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, శ్మశాన వాటికలు, విద్యుత్ వీధి దీపాలు వంటి సౌకర్యాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రధాన జంక్షన్ల అభివృద్ధి,



రహదారుల విస్తరణ, ఆధునిక ట్రాఫిక్ నిర్వహణ చర్యలకు అవసరమైన అనుమతులు, నిధులు అందించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. మేయర్ సమర్పించిన ప్రతిపాదనలను అధికారులు సానుకూలంగా స్వీకరించి, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రాధాన్యతా పనులను వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశాలు కరీంనగర్ నగర భవిష్యత్ అభివృద్ధికి కీలక మలుపుగా నిలుస్తాయని, ప్రజల ఆశలకు అనుగుణంగా అన్ని శాఖల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయనున్నట్లు మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు.



## సెక్టార్ కమిటీల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలి

**- మంథనిలో బీఎస్పీ నియోజకవర్గ సమీక్ష సమావేశం**

**మంథని, ఆగస్టు 06, (జనంసాక్షి ) :**
బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంథని అసెంబ్లీ నియోజకవర్గ సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. మంథని అసెంబ్లీ ఇన్చార్జి జనగామ రవికుమార్ అధ్యక్షతన మంథని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి బీఎస్పీ జోన్ ఇన్‌చార్జి వరికిల్ల మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు నియోజకవర్గంలో సెక్టార్ కమిటీల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులకు సూచించారు. అలాగే అక్టోబర్ 9న నిర్వహించే బీఎస్పీ వ్యవస్థాపక నేత కాన్షీరాం వర్ధంతి సభను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ బలోపేతం, సంస్థాగత విస్తరణ, రానున్న కార్యక్రమాల విజయవంతంపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి బాల కళ్యాణ్, పంజా పార్లమెంట్ ఇన్‌చార్జి కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజనర్సయ్య, జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి, జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు, మంథని నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, ఉపాధ్యక్షుడు ఏట సంపత్, ప్రధాన కార్యదర్శి పూరెల్ల రాజేష్, కార్యదర్శి కోటప్పర్తి చంద్రశేఖర్, రామగిరి మండల అధ్యక్షుడు వేణుకుంట్ల, ఇరుగురాల సదానందం, గజ్జల సురేష్, పేగ నరేష్, బూడిద గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశ రైతాంగం పై స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తీవ్ర ప్రభావం

**పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో-కన్వీనర్ చెల్పూరి రాము**



**జమ్మికుంట, ఆగస్టు 06 (జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశ రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని గురువారం రోజున జమ్మికుంటలో పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో-కన్వీనర్ చెల్పూరి రాము ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చెల్పూరి రాము మాట్లాడుతూఒకవైపు ఎల్‌నీనో ప్రభావం, మరోవైపు ఎరువులు,విత్తనాలు,పురుగు మందుల ధరలు పెరగడంతో ఇప్పటికే రైతాంగంపై తీవ్ర ఆర్థిక భారం పడిందని ఆయన అన్నారు.పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరగడంతో రైతులు అయోమయ పరిస్థితుల్లో వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పత్తి దిగుమతులపై ప్రస్తుతం ఉన్న 11 శాతం దిగుమతి సుంకాన్ని ఎత్తివేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం రైతులపై మరో పిడుగులా మారనుందని చెల్పూరి రాము విమర్శించారు. దిగుమతి సుంకాన్ని తొలగిస్తే విదేశీ పత్తి తక్కువ ధరలకు దేశ మార్కెట్లోకి రావడంతో దేశీయ పత్తి ధరలు పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలు,పెరుగుతున్న సాగు ఖర్చులతో సతమతమవుతున్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం,కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరించడం దురదృష్టకరమని ఆయన అన్నారు. పత్తి దిగుమతులపై ఉన్న 11 శాతం సుంకాన్ని యథావిధిగా కొనసాగించాలని,రైతులకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధ హామీ కల్పించాలని,రైతు వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని చెల్పూరి రాము డిమాండ్ చేశారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు వెంటనే విడుదల చేయాలి

**- సంతకాల సేకరణలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ రెడ్డి, నారాయణ రెడ్డి ల డిమాండ్**



**మంథని, ఆగస్టు 06, ( జనంసాక్షి) :**
రాష్ట్రంలో పేరుకుపోయిన ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్ల నారాయణ రెడ్డి ల డిమాండ్ చేశారు. ఫీజుల బకాయి బీజేపీ లడాయి కార్యక్రమం భాగంగా గురువారం పెద్దపల్లి జిల్లా మంథని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ లో విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు చెల్లించే వరకు బిజెపి పార్టీ తరఫున పోరాటం చేస్తూనే ఉంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాగారంలో రైతుల వ్యవసాయ మోటార్లు, కాపర్ వైర్ల చోరీలు

**- అరికట్టాలని సర్పంచ్ కి రైతుల వినతి**

**కమాన్ పూర్, ఆగస్టు 06, (జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం నాగారం, లింగాల గ్రామపంచాయతీ పరిధిలో రైతుల వ్యవసాయ మోటార్లు, కాపర్ వైర్ల చోరీలు విచ్చలవిడిగా పెరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. నాగారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో రైతులు ఈ సమస్యను ప్రధానంగా ప్రస్తావించారు. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో దొంగలు రాత్రివేళల్లో పొలాల్లోకి చొరబడి వ్యవసాయ మోటార్లు, బావుల వద్ద ఉన్న కాపర్ వైర్లను ఎత్తుకెళు తున్నారని తెలిపారు. గతంలో కూడా ఇలాంటి చోరీలు జరిగాయని, ఇప్పుడు మరింత పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. చోరీలను అరికట్టేందుకు పోలీసు శాఖతో సమన్వయం చేసి తగు చర్యలు చేపట్టాలని గ్రామ రైతులు సర్పంచ్ పొనగంటి కుమార్ కు వినతి పత్రం అందజేశారు. చోరీల కారణంగా ఇప్పటికే అనేకమంది రైతులు లక్షలాది రూపాయల నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.



## జయశంకర్, గద్దర్ లకు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**మంథని, ఆగస్టు 06, (జనంసాక్షి) :**
తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త, ఉద్యమ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, ప్రజా యుద్ధనౌక, కవి ,రచయిత, గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతి సందర్భంగా గురువారం మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వారికీ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వ్యవసాయ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఆర్టిఏ మెంబెర్ మంథని సురేష్, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్ లు, గ్రామ ఉప సర్పంచ్ లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వార్డుసభ్యులు, అన్ని విభాగల నాయకులు పాల్గొన్నారు.

## ప్రొ. జయశంకర్ సేవలు చిరస్మరణీయం

**- మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని**



**హుజురాబాద్, ఆగస్టు 6 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొ. జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయమని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని పేర్కొన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా గురువారంమున్సిపల్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, మేనేజర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 26 వార్డులో మొక్కలు పంపిణీ

**హుజురాబాద్, ఆగస్టు 6 (జనంసాక్షి) :**
హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 26 వార్డు లో గురువారం వనమహోత్సవం కార్యక్రమం లో భాగంగా మున్సిపల్ ఆద్వర్యం లో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 26 వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య ఆద్వర్యం లో మొక్కలు పంపిణీ చేశారు. పూలు, పండ్లు మొక్కలు ఇవ్వడం జరిగింది. మొక్కలు నాటడం ద్వారా ఇంటి ఆవరణలో శుభ్రం తో పాటు, ఆక్సిజన్ ఇవ్వడానికి దోహదం చేసేందుకు మొక్కలు ఎంతో కీలకంగా నాటాలని, ఏ ప్రభుత్వం అయినా చెట్లు పెంపకానికి అత్యదిక ప్రాధాన్యత ఇవ్వాలని కౌన్సిలర్ లావణ్య పేర్కొన్నారు.

## జయశంకర్ సార్ కు అధికారికంగా నివాళులు



**కమాన్ పూర్, ఆగస్టు 06, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డితో పాటు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో ప్రియాంక, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు, ఎంపీవో సౌమ్య, మండలంలోని సర్పంచ్ లు రంగు సత్యనారాయణ, షీలారపు మల్లయ్య, బొంగోని సదయ్య, బంగారు కళ్యాణి మహేష్, పొనగంటి కుమార్, గుమ్మడి శ్రీనివాస్, పోలుదాసరి వనిత సాయికుమార్, పల్లె మాధవి నారాయణ తో పాటు మండల పరిషత్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చందనాపూర్ లో వారసంత ప్రారంభం

### గ్రామ ప్రజలకు



**రామగిరి, ఆగస్టు 06, ( జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందనాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రతి వారానికి ఒకసారి నిర్వహించే వారసంతను గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ తో కలిసి గురువారం మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వారాంతపు సంతలో కూరగాయలు, పండ్లు, కిరాణా వస్తువులు, గృహోపకరణాలు, వ్యవసాయానికి అవసరమైన వస్తువులు, ఇతర నిత్యావసర సరుకులు ప్రజలకు అందుబాటులో ఉంటాయని, గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి వారం జరిగే సంతకు విచ్చేసి, తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసి స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.ఎస్ అన్వర్, చందనాపూర్ ఉప సర్పంచ్ రజిత రామ్ చందర్, వార్డు సభ్యులు, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు, రామగిరి మండల ల్యాబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రి తదితరులు పాల్గొన్నారు.

# తెగిపోయిన కొండాపూర్ చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

## అధికారులకు కీలక ఆదేశాలు



**సిరికొండ, ఆగస్టు 6 (జనం సాక్షి):** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండల పరిధిలోని కొండాపూర్ చెరువు తెగిపోయిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి గురువారం కొండాపూర్ గ్రామాన్ని సందర్శించారు. చెరువు పరిస్థితిని పరిశీలించి, జరిగిన నష్టంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిన్న ఉదయం కొండాపూర్ చెరువుకు గండి పడిన విషయం తెలుసుకున్న వెంటనే సిరికొండ ఎస్ఐ జె. రామకృష్ణ స్పందించి సంఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానిక ప్రజల సహకారంతో జేసీబీ, ట్రాక్టర్ల ద్వారా మొరం తరలించి గండిని పూడ్చేందుకు తక్షణ చర్యలు చేపట్టారు. అయితే ఎగువ ప్రాంతాల నుంచి వరద నీటి ప్రవాహం పెరగడంతో తాత్కాలిక మరమ్మతులు నిలవలేకపోయాయి. రాత్రి సుమారు 2 గంటల సమయంలో వరద ఉధృతికి చెరువు పూర్తిగా తెగిపోయిందని కొండాపూర్ సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్ తెలిపారు. చెరువు తెగిపోవడంతో కింద ఉన్న వ్యవసాయ భూముల్లోకి వరద నీరు చేరి పంటలకు నష్టం వాటిల్లింది. దీంతో ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని పరిశీలించారు. చెరువు కింద ఉన్న పొలాల్లో పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు న్యాయం జరిగేలా నివేదిక సిద్ధం చేయాలని స్థానిక వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మండల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల ప్రజలు ఉన్నారు. అనంతరం ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, చెరువు తెగిపోవడం వల్ల దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అలాగే కొండాపూర్ చెరువును పూర్తిస్థాయిలో సర్వే చేసి అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్థానిక తహసీల్దార్‌ను కోరారు. చెరువు పరిధిలో ఉన్న ఆక్రమణలపై కూడా ఎమ్మెల్యే స్పందించారు. చెరువులో కబ్జాలు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు, రైతులకు నష్టం కలగకుండా చెరువుల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## అధికారులు, ప్రతినిధుల సమన్వయంతోనే అభివృద్ధి

### మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి

**కమాన్ పూర్, ఆగస్టు 06, ( జనంసాక్షి ) :** అధికారుల, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మండల ప్రత్యేక అధికారి, పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈవో సంజీవరావు అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన నిర్వహించారు. వ్యవసాయ శాఖ, విబిజి రాంజి, జలసిరి శాఖ, విద్యా శాఖ, వైద్య, ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖ, మిషన్ భగిరథ శాఖ, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, పౌర సరపరా శాఖ, గృహనిర్మాణ శాఖ, గ్రామిణాభివృద్ధి శాఖ, పశుపోషణ శాఖ, అటవీ శాఖ, ఎక్సైస్ శాఖ, మత్య శాఖ, ఉద్యానవన శాఖ వారు మండల స్థాయి అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. పలు శాఖల సమస్యలపై చర్చ జరిపిన అనంతరం తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ప్రియాంక, తహసిల్దార్ వాసంతి, ఏఎంసి చైర్మన్ రాజు, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు, ఎంపీవో సౌమ్య, మండలంలోని సర్పంచ్ లు రంగు సత్యనారాయణ, షీలారపు మల్లయ్య, బొంగోని సదయ్య, బంగారు కళ్యాణి మహేష్, పొనగంటి కుమార్, గుమ్మడి శ్రీనివాస్, పోలుదాసరి వనిత సాయికుమార్, పల్లె మాధవి నారాయణ తో పాటు పలు శాఖల మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## చౌకధరల దుకాణాలు ప్రారంభం

### సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**పెద్ద కొడప్గల్ ఆగస్టు 06 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని బేగంపూర్, టీకారాం తాండ, తలాబ్ తాండ గ్రామాలలో గురువారం చౌక ధరల దుకాణాలను తహశీల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్ స్థానిక సర్పంచులు సునీత, రాజేందర్ లతో కలిసి ప్రారంభించారు. చౌక ధరల దుకాణాలు తమ గ్రామాలలో ఏర్పాటు చేయడంతో ఆయా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకు బేగంపూర్ గ్రామం నుంచి సుమారు 3 కిలోమీటర్ల దూరంలో గల పెద్ద కొడప్గల్ రేషన్ దుకాణానికి, టీకారం తాండ నుంచి సుమారు 5 కిలోమీటర్ల దూరంలోని అంజని గ్రామ రేషన్ దుకాణానికి, తలాబ్ తాండ నుంచి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో గల శివాపూర్ గ్రామంలోని రేషన్ దుకాణానికి నడుచుకుంటూ వెళ్లి బియ్యం తెచ్చుకునే వారమని ఆయా గ్రామస్తులు తెలిపారు. ఆటోలలో వెళితే ప్రతి నెల 100 రూపాయలు ఖర్చు అయ్యేవని, నేడు తమ గ్రామంలోనే రేషన్ దుకాణాలను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యామప్ప పటేల్, మాజీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, నాయకులు గణపతిరావు, నాగిరెడ్డి, సంజీవ్, బస్వరాజ్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి - జక్కాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ కమిటీల ఏకగ్రీవ ఎన్నిక

### పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని నాయకుల పిలుపు



**నిజాంసాగర్, ఆగస్టు 6 (జనంసాక్షి):** జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సూచనలు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఆదేశాల మేరకు నిజాంసాగర్ మండలం లోని వడ్డేపల్లి, జక్కాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను గురువారం ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రజా పండరి ఆధ్వర్యంలో కమిటీలను ప్రకటించారు. వడ్డేపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ధ్యానబోయిన రాజారం, ఉపాధ్యక్షుడిగా గాండ్ల పండరి, ప్రధాన కార్యదర్శిగా పాల్త్య రాములు, కార్యదర్శిగా బంగ్లా సంతోష్ గౌడ్, సలహాదారుడిగా ధ్యానబోయిన సాయిలును ఎన్నుకున్నారు. జక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఈడ్గీ సాయగౌడ్, ఉపాధ్యక్షుడిగా ఉప్పరి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి శివకుమార్, కార్యదర్శిగా గైనీ గోపాల్, సలహాదారుడిగా చాకలి బాలయ్యలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.



## కుర్డుల్ పేట్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా

# తూంపల్లి మహిపాల్ ఏకగ్రీవ ఎన్నిక

**సిరికొండ, ఆగస్టు 6 (జనంసాక్షి):** సిరికొండ మండలంలోని కుర్డుల్ పేట్ గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడిగా తూంపల్లి మహిపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తూంపల్లి మహిపాల్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఉప సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి సహకారంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి కాంగ్రెస్ శ్రేణుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతన అధ్యక్షుడు తూంపల్లి మహిపాల్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, గ్రామ యువత పాల్గొన్నారు.

# శిశువుకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం

### ప్రతి తల్లి తల్లిపాలను తప్పనిసరిగా అందించాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6( జనంసాక్షి)** మహిళాభివృద్ధి, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం తాడ్వాయి మండలంలోని ఎర్రపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం, అలాగే "బేటీ బచావో ? బేటీ పడావో" కార్యక్రమంలో భాగంగా బేబీ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, నవజాత శిశువుకు తల్లిపాలు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని తెలిపారు. పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం ద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. తల్లులు మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, డబ్బా పాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని సూచించారు. ప్రజా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబిన్లను బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిపాల ప్రాముఖ్యతపై సమాజంలో మరింత అవగాహన కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం "బేటీ బచావో బేటీ పడావో" కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడ శిశువుకు జన్మనిచ్చిన తల్లులకు జిల్లా కలెక్టర్ బేబీ కిట్లను పంపిణీ చేశారు. ఆడబిడ్డ పుట్టుకను కుటుంబాలు ఆనందంగా స్వాగతిస్తూ, బాలికల విద్య, ఆరోగ్యం, భద్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లాలో ఈ తరహా బేబీ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని తొలిసారిగా నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ యన్ వై గిరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ అరుణ్ భాస్కర్, కామారెడ్డి ప్రాజెక్టు ఇన్‌చార్జి సీడీపీవో కవిత, తహసీల్దార్ శ్వేత, వైద్యాధికారి డాక్టర్ కాశీ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, గ్రామ సర్పంచ్ మల్లవ్వ, జిల్లా మహిళా సాధికారత సిబ్బంది, పోషణ్ అభియాన్ సమన్వయకర్త, ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ ఆవశ్యకతను దేశ, విదేశాల్లో చాటి చెబుతూ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన, ప్రజా విశ్వాసాన్ని పెంపొందించే పోలీసింగ్ అందించాలని పోలీసు సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి, డీఎస్పీ గట్టు మల్లు, సీఐ సంపత్, ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, మినిస్టీరియల్ సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

జమ్మికుంట, ఆగస్టు 06 (జనంసాక్షి): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో



గురువారం చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ముఖ్యంగా తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఆయన సిద్ధాంతపరంగా మార్గనిర్దేశం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి ,వికాస్, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, శ్రీనివాస్, టీపీఎస్ రమేష్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

### ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: ఎమ్మార్వో రాజశేఖర్

పెద్ద కొడప్గల్ ఆగస్ట్ 06 (జనంసాక్షి): ఆచార్య జయశంకర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పెద్ద కొడప్గల్ తహశీల్దార్ రాజశేఖర్ సూచించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకే ఊపిరిగా జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప దిక్సూచి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ప్రొఫెసర్ జయశంకర్ చూపిన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంలో భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కామారెడ్డి, జిల్లా ప్రతినిధి ఆగస్టు 6( జనంసాక్షి) జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) భద్రత అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్



ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను నెలవారీ తనిఖీలో భాగంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో అమలవుతున్న ద్వంద్వ తాళాల విధానం, సీసీటీవీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక పరికరాల అందుబాటు, సందర్శకుల నమోదు పుస్తకం, భద్రతా రిజిస్టర్ల నిర్వహణతో పాటు ఇతర భద్రతా ప్రమాణాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అధికారులు తో మాట్లాడిన జిల్లా కలెక్టర్, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈవీఎం గోదాంలో అన్ని భద్రతా నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. గోదాంలో 24 గంటల భద్రతతో పాటు నిరంతర సీసీటీవీ పర్యవేక్షణ కొనసాగాలని, అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి, ఎన్నికల శాఖ అధికారులు, ఈవీఎం గోదాం ఇన్‌చార్జి, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ 92 వ జయంతి వేడుకలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 06 జనంసాక్షి: నిజామాబాద్ కమిషన రేట్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు కీ? శే? ప్రొఫెసర్ జయశంకర్ సార్ 92వ జయంతి వేడుకలు అదనపు పోలీస్ కమిషనర్ ( అడ్మిన్ ) ఎన్. శుభం ప్రకాష్ పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ ( అడ్మిన్) మాటా ్లడుతూ 1934 ఆగస్టు 6న వరంగల్ జిల్లా ఆత్మకూర్ మండలం అక్కంపేట గ్రామంలో జన్మించారని, 1952 సంవత్సరం ముల్కీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ జయంతి సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఎ.సి.పి నరేందర్ , ఎ.ఆర్ ఎ.సి.పి శ్రీరాములు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , ఎ.ఓ ఆసియా బేగం, ఆఫీస్ సూపరింటెండెంటు శంకర్, రిజర్వు ఇన్స్పెక్టర్స్ (అడ్మిన్) ధరణి కుమార్ (ఎమ్టిఓ శేఖర్ బాబు, (వెల్ఫేర్) సతీష్ , యాదగిరి, పోలీస్ కార్యాలయం సిబ్బంది సి.సి.ఆర్.బి సిబ్బంది, సి.ఎస్.బి సిబ్బంది , ఐ.టి కోర్ సిబ్బంది,పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది , సెంట్రల్ కాంప్లెం టు సెల్ సిబ్బంది , భరోసా సెంటర్ సిబ్బంది హాజరుకావడం జరిగింది.




## ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

8వ కాలనీ, (జనంసాక్షి) ఆగస్టు 6: ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆర్జీ-2 ఏరియా కార్యాలయంలో గురువారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్జీ-2 జనరల్ మేనేజర్ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మొదటి నుంచి చివరి వరకు ఆచార్య జయశంకర్ అసమాన కృషి చేశారని, తన జీవితాన్నంతా తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధనకు అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి గంధం సాంబశివరావు, అధికార ప్రతినిధి, పర్సనల్ హెచ్‌వోడి సునీల్ ప్రసాద్, సీఎంఓఏఐ బ్రాంచ్ కార్యదర్శి పెద్ది నరసింహులు, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్, డీజీఎం (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్) వెంకట రామచంద్ర, సివిల్ ఎస్సీ బాలరాజు, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ సునీత, ఐటీ మేనేజర్ అశ్విని, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, వివిధ విభాగాల అధిపతులు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొని ఆచార్య జయశంకర్‌కు ఘనంగా నివాళు లర్పించారు.




# ప్లాస్టిక్ రహిత గ్రామాలే ఆరోగ్యకర సమాజానికి పునాది

## ఎండ్రియాల్‌లో పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు6 (జనం సాక్షి) కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని ఎండ్రియాల్ గ్రామంలో ప్లాస్టిక్ రహిత గ్రామాల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టింది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పైలట్ ప్రాజెక్టును ప్రారంభించి గ్రామంలోని ప్రతి ఇంటికి జ్యూట్ సంచులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నేల, నీటి వనరులు కలుషితమవడంతో పాటు పశువుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని, ప్లాస్టిక్‌ను కాల్చడం వల్ల వెలువడే విషపూరిత వాయువులు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. కాలువలు మూసుకుపోవడం, పారిశుధ్య సమస్యలు, దోమల వ్యాప్తి వంటి సమస్యలకు కూడా ప్లాస్టిక్ ప్రధాన కారణమని వివరించారు. ప్రతి కుటుంబం మార్కెట్‌కు వెళ్లేటప్పుడు జ్యూట్ సంచులను వినియోగించి ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ సంచులను పూర్తిగా వాడకుండా ఉండాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల లక్ష్యాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేసి, ఈ నమూనాను జిల్లాలోని ఇతర గ్రామాలకు విస్తరించే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, ఎంపీడీవో, తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# గొలుసు కట్టు కాలువ చెత్తను తొలగించి, సైడ్ వాల్ నిర్మించాలి

**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 6 (జనంసాక్షి)**

ఒకనాడు సిరిసిల్ల పట్టణ ప్రజలకు తాగునీరు అందించిన సహజ సిద్ధమైన గొలుసుకట్టు కాలువ కాలక్రమంలో పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా మురికి కాలువగా మారిపోయింది. సంవత్సరాల తరబడి అధికారులు, మున్సిపల్ పాలకవర్గాలు పట్టించుకోక పోవడంతో నేడు ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి. అస్తవ్యస్తంగా మారిన కాలువను సరి చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందని, స్థానికులు మున్సిపల్ పాలకవర్గానికి మొరపెట్టుకుంటున్నారు.

మానేరు వాగును ఆనుకొని ప్రవహిస్తున్న మురికినీటి కాలువ నిర్మించి దశాబ్దాలు గడుస్తున్నా పట్టించుకునే వారు లేక అక్కడక్కడ కూలిపోతుంది. ఒకప్పుడు ఈ కాలువలో మంచినీరు పారేది, తదనంతరం ఇప్పుడు ఇదే కాలువ మురికికాలువగా మారింది. ఈ కాలువకు జనావాసాలు దగ్గరగా ఉండడంతో చెత్త కూడా విపరీతంగా పెరిగిపోయింది. చెత్తను తొలగించకపోవడంతో కాలువనిండా చెత్త పేరుకుపోయి దుర్గంధాన్ని వెదజల్లుతుంది. కాల్వకు ఉన్న సైడ్ వాల్ రాళ్లు కూలిపోయి మురికి గుంటలా మారినా పాలకవర్గం కన్నెత్తి చూడడం లేదు. నెహ్రూనగర్ మానేరునది తీరాన బైపాస్ వాకింగ్ రోడ్డును వేయడంతో ఆ రహదారికి వెళ్లాలన్న ఉద్దేశంతో కాలువపై రహదారి కోసం పైపులు వేసి మట్టి పోసుకున్నారు. స్థానికులు. వర్షాకాలం కావడంతో మట్టి కొట్టుకుపోయి నీరు పైపుల నుండి వెళ్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది ఈ గొలుసు కట్టు చెరువును బాగుచేసి రహదారి కల్పించాలని కోరుతున్నారు.





రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మురికి కాల్వలోంచి దుర్గంధం వెద జల్లుతున్నందున కాలువను బాగు చేసి స్థానికుల ఇబ్బందులు తీర్చాలి.

**బీడీ కార్మికురాలు, కట్ల శ్యామల**



నెహ్రూ నగర్ కు దగ్గరలో ఉన్న కాలువ లోంచి చెత్తను తొలగించి సైడ్ వాల్ నిర్మించాలి.

**స్థానికుడు, ఆడెపు కనకయ్య**



## అమరుడు జయశంకర్ సేవలు చిరస్మరణీయం

**ఎస్సై మోతిరాం**

**రుద్రంగి ఆగస్టు 6 (జనంసాక్షి)**

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ దిక్సూచి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా బుధవారం తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు,రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ఆయన చిత్రపటాలకు నివాళులు అర్పించి, ఆయన సేవలను స్మరించుకుంటున్నారు. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై మోతిరాం ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రొ. జయశంకర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి సెల్యూట్ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మోతిరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ప్రొ. జయశంకర్ చేసిన కృషి మరువలేనిదని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సన్మానం

**డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి**

**ముస్తాబాద్ ఆగస్టు 06 (జనంసాక్షి)**



బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ తీసుకుని, ఇటీవల విడుదలైన కోర్టు ఉద్యోగ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన ముగ్గురు అభ్యర్థులను బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి మరియు సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కోర్టు ఉద్యోగాలు సాధించిన కొత్తకొండ కావ్యశ్రీ, లింగంపల్లి మానస, గసికంటి ప్రత్యూషలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి మాట్లాడుతూ. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఇంతటితో ఆగిపోకుండా ఉన్నత ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. అలాగే జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులు బిసి స్టడీ సర్కిల్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ ఉచితంగా అందిస్తున్న గ్రూప్ 1, 2, 3, 4, బ్యాంకింగ్, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సీ, పోలీసు ఉద్యోగాల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 125 రోజుల ఉచిత ఫౌండేషన్ కోర్సును, అలాగే హైదరాబాద్లో ఇచ్చే సివిల్స్ ఉచిత కోచింగ్ను ఉపయోగించుకుని ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు హరీష్, సురేష్, కిరణ్మయి, దివ్య తదితరులు పాల్గొన్నారు.



**తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళి**

## మున్సిపల్ కార్యాలయంలో జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జనం సాక్షి )**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిన తెలంగాణ ముద్దుబిడ్డ, సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ అని కొనియాడారు. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధననే ఏకైక లక్ష్యంగా పెట్టుకుని ఉద్యమించిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, చూపిన మార్గంలో నడవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, కౌన్సిలర్లు అంజాద్, జావీద్, మజీద్, లడ్డు, హఫీజ్, లోలం శ్రీనివాస్, మన్సూర్, కో-ఆప్షన్ సభ్యుడు ముబాషీర్, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, డీఈ హన్మంత్ రావు, ఏఈతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన ఇంచార్జి కలెక్టర్ భవేష్ మిశ్రా

**స్వాగతం పలికిన అదనపు కలెక్టర్, అధికారులు**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 06 జనంసాక్షి :**



నిజామాబాద్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా భవేష్ మిశ్రా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 10.45 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న ఇంచార్జి కలెక్టర్ ను అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత తదితరులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ ను వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం అధికారులతో సమావేశమై వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు.

## స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విలేకరులకు క్రీడా పోటీలు

**పోటీలను ప్రారంభించిన ఏసిపి ప్రకాష్ యాదవ్**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 06 జనం సాక్షి:**



నిరంతరం అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా నిలుస్తూ అలుపెరుగని పోరాటం చేస్తున్న విలేకరులకు మానసిక ప్రశాంతత కోసం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్లో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా ఏసిపి ప్రకాష్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ప్రశాంతత శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తూ అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా నిలుస్తున్నారు అని విలేకరులను ప్రశంసించారు. ప్రతి సంవత్సరం క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని ఆయన అన్నారు. విలేకరులు సమాజానికి వెన్నెముక లాంటి వారని ఆరోగ్యంగా ఉండి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి అప్పుడప్పుడు ఇలాంటి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచర్ రెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాగ్మరే సుభాష్ ,కోశాధికారి రాజ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు, ఉపాధ్యక్షుడు గోవిందరాజు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ సాలె ఆశన్న హఠాన్మరణం

**నిజాంసాగర్, ఆగస్టు 5 (జనంసాక్షి):**



నిజాంసాగర్ మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ సాలె ఆశన్న బుధవారం సాయంత్రం కారు నడుపుతున్న సమయంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందారు. ఆయన మృతి పాత్రికేయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. పలువురు పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.





## వరి విత్తనాలు అందుబాటులో
# లేవు బిఆర్ ఎస్ పార్టీ ఆరోపణ

**ముస్తాబాద్ ఆగస్టు 06 (జనంసాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ అధికారిణికి వరి విత్తనాలు ఫెర్టిలైజర్ షాపుల్లో రైతులకు అందుబాటులో ఉంచాలని బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం. ఈ సందర్భంగా మాట్లాడుతూవరి పంట వేయకుండా ప్రభుత్వ కుట్ర.రాష్ట్రలో అందుబాటులో లేని వరి విత్తనాలు.అధికారుల ద్వారా రైతులపై ప్రభుత్వ ఒత్తిడి.నీళ్ళున్నా రైతు వరి, పత్తి వేయకుండా ప్రభుత్వ విశ్వ ప్రయత్నం.రైతులు కందులు, పెసర్లు, బెంబేర్ల పంటకే మరిమితం కావాలంటున్న అసమర్థ ప్రభుత్వం.వర్షాకాలం మొదట్లో వర్షాలు లేక రైతులు వరి పంటను అంతంత మాత్రంగా వేశారు. గతవారం రోజుల క్రితం కురిసిన వర్షంతో రైతులందరూ వరి విత్తనాలు తెచ్చుకొని తుకాలు పోద్దామని ఫర్టిలైజర్ దుకాణాలకు వడ్లకొరకు వెళ్తే ఎక్కడా కూడా వడ్లు అందుబాటులో లేవ్వు... విషయం ఆరతీయగా వ్యవసాయ అధికారులు ఫెర్టిలైజర్ షాపుల్లో వడ్లు అమ్మవద్దని, షాపులలో ఒక బస్తా వడ్లు కూడా ఉండవద్దని వారిపై వొత్తిడితో వాళ్ల దగ్గర ఉన్నటువంటి వడ్లను తిరిగి విత్తనపు కంపెనీలకు పంపించరు. మండలంలోనే ఎక్కడా కూడా విత్తనపు వడ్లు అందుబాటులో లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని, ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమనేది వీరు చేసే చేష్టలద్వారా ప్రజలందరికీ తెలుస్తుందని రైతులకు విత్తనపు వడ్లు అందుబాటులో లేకుండా, పంట వేయకుండా చూస్తే ఎరువుల కొరకు గానీ, పంట కొనుగోలు కొరకు గాని ప్రభుత్వంపై ఒత్తిడి లేకుండా ఉంటుందని ఇలా ఆదిలోనే రైతుగొంతు కోసే ప్రయత్నం రేవంత్ రెడ్డి సర్కారు చేస్తుందని దుయ్యబట్టారు. వర్షాలు పడి నీళ్లు వస్తున్నాగాని ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుతడి పంటలైన కందులు, పెసర్లు, బబ్బెర్లు పెట్టుకోవాలని అధికారుల ద్వారా రైతులకు చెప్పడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. కేసీఆర్ గారి హయాంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రాజులు చేస్తే, ఈ ప్రభుత్వం రైతులను ముప్పతిప్పలు పెడుతూ ఆగం చేస్తుందని అన్నారు. వచ్చే రెండుమూడు రోజుల్లో షాపుల్లో వడ్లను అందుబాటులో ఉంచకుంటే రైతుల పక్షాన ఉద్యమించడానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతుందని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు రాచమడుగు సంతోష్ రావు, గూడూరి భరత్, రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, యూత్ పట్టణ అధ్యక్షులు మిరుదొడ్డి యాదగిరి, సుంచు గణేష్, వెంకటేష్, రైతులు రేసు కిషన్, నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లిపూర్ విద్యార్థులు ఎంపిక

**రాయికల్ ఆగస్టు 6 జనం సాక్షి :**

ఇటీవల జగిత్యాల జిల్లాలోని వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 10 సంవత్సరాల లోపు విభాగంలో అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి చెందిన బట్టు అనన్య 60 మీటర్ల పరుగు పందెంలో లో గోల్డ్ మెడల్,300 మీటర్ల పరుగు లో గోల్డ్ మెడల్, అండర్ 12 సంవత్సరాల విభాగంలో ఆర్.రాహుల్ 400 మీటర్ల పరుగు లో సిల్వర్ మెడల్ ,అలాగే 18 సంవత్సరాల విభాగంలో డిస్కస్ త్రో లో అల్లిపూర్ విద్యార్థిని జూ. శిరీష గోల్డ్ మెడల్ సాధించి ఈ నెల 7నుండి 8 తేదీలలో హన్మకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, ఫిజికల్ డైరెక్టర్ క్రిష్ణ ప్రసాద్ లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, ఉపాధ్యాయులు గ్రామస్థులు అభినందించారు.



## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన సన్ రైజ్ పాఠశాల విద్యార్థులు

**మేడిపల్లి,ఆగస్టు 6 (జనంసాక్షి):**

జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో సన్ రైజ్ స్కూల్ పోరుమల్ల విద్యార్థులు అండర్ -6 స్టాండింగ్ లాంగ్ జంప్ ఇందూరి శ్రీనయ, బత్తిని సుహాస్, అండర్ -8 బడే డేవిడ్ ఆస్టిన్ పాల్, 60 మీటర్స్ పరుగు పందెంలో దార తణ్మయి, అండర్ -10 స్టాండింగ్ లాంగ్ జంప్ కాలగిరి రిత్విక్ రెడ్డి 300మీటర్స్ పరుగు పందెంలో యాగాండ్ల మంవిత్ అద్భుత ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్ల అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి బుధవారం తెలిపారు. ఈ నెల 7,8 తేదీల్లో హనుమకొండ జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని, రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అందుకు సహకరించిన పి ఇ టి దార దిలీప్ ను పాఠశాల ప్రిన్సిపాల్ ఎడ్వార్డ్ జోయెల్ మరియు అధ్యాపాక బృందం అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దమ్మనపేట గ్రామం ఆదర్శం

**మేడిపల్లి,ఆగస్టు 6 (జనంసాక్షి):**

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని దమ్మనపేట గ్రామ సర్పంచ్ తొగరి రాజమణి-లక్ష్మీపతి నాయకత్వంలో, గ్రామ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామ ప్రజల సమిష్టి కృషితో “ప్రైవేట్ పాఠశాలలు వద్దు ? ప్రభుత్వ పాఠశాల ముద్దు” అనే నినాదాన్ని విజయవంతంగా అమలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ పాఠశాలల బస్సులను గ్రామంలోకి రాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించి, వారిని ఒప్పించి ఈ విద్యా సంవత్సరంలో 100 మందికి పైగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడంలో విజయం సాధించారు. ఈ విశిష్ట సేవలను గుర్తించి డి ఇ ఓ (జిల్లా విద్యా అధికారి) రాము, దమ్మనపేట గ్రామ సర్పంచ్ తొగరి రాజమణి-లక్ష్మీపతి లకు చిరు సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల బలోపేతమే సమాజాభివృద్ధికి బాట అని,గ్రామాభివృద్ధికి తోడ్పాటులో తమ వంతుగా పనిచేయడానికి ఎల్లప్పుడు ముందు ఉంటామని తెలియజేశారు.



## కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**కరీంనగర్ లీగల్, ఆగస్టు 6 (జనంసాక్షి)**

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం న్యాయవాదులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన పోరాటం, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ చంద్రపాటి కిరణ్ కుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బెజ్జంకి శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉపాధ్యాయుల కరుణశ్రీతో పాటు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్కు ఘనంగా నివాళులర్పించారు.




## జనసేన ఆత్మీయ సభను విజయవంతం చేయాలి: కందుల రాజిరెడ్డి

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 6, ( జనంసాక్షి)**




ఈ నెల 9న కరీంనగర్లో నిర్వహించనున్న జనసేన ఆత్మీయ సభను విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు కందుల రాజిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక భగత్నగర్లోని శ్రీ కన్వెన్షన్లో నిర్వహించిన జనసేన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 9న వాసర గార్డెన్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తల్లూరి, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని వెల్లడించారు.ఉదయం 8 గంటలకు చల్మెడ ఆనంద్రావు ఆస్పత్రి ఎదురుగా నూతన జనసేన పార్టీ పార్లమెంట్ స్థాయి కార్యాలయాన్ని ప్రారంభించి, అక్కడి నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం కోర్టు చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, మార్కెట్ రోడ్డులోని అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, కమాన్ మీదుగా వాసర గార్డెన్కు ర్యాలీ చేరుకుంటుందని చెప్పారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా జనసేన పార్టీలో చేరికల కార్యక్రమం కూడా నిర్వహించారు. కరీంనగర్కు చెందిన పొలాస వాసు, నాగరాజు, ఖమ్మం శ్రీనివాస్, తిరుపతి, తిరుపతి సాయి, గణేష్, అర్జున్ స్వామితో పాటు సుమారు 50 మందికి కందుల రాజిరెడ్డి పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు.ఈ సమావేశంలో కరీంనగర్ నియోజకవర్గ నాయకులు కాసరాజు, వీర్ల శ్రీనివాసరావు, మహాదేవ రాజ్కుమార్, పొన్నాల తిరుపతి, వేణుగోపాల్ రెడ్డి, జంగ మహేష్, రేగుల హరీష్, గాలిపెల్లి కుమార్, అన్వేష్ రెడ్డి, కందగట్ల సరూప, వేముల శిరీష, శకుంతల, సుజాతతో పాటు పలువురు జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.